## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

సంపుటి : 03 సంచిక : 140 ఎడిటర్ : వేణు గోపాల్ రెడ్డి పేజిలు : 08, వెల రూ. 2రూ/ శుక్రవారం - 20 - డిసెంబర్- 2024


## త్వరలో మానస సరోవర యాత్ర?

భారత్- చైనాల మధ్య ఆరు కీలక ఒప్పందాలు?

భారతదేశంలోని హిందువుల చిరకాల వాంఛ త్వరలో నెరవేరనుంది.



భారతదేశంలోని హిందువుల చిరకాల వాంఛ త్వరలో నెరవేరనుంది. కైలాస మానసరోవర యాత్ర చేయాలనుకుంటున్నవారి ఆశ సాకారంకానుంది. ఇందుకు భారత్- చైనాల మధ్య చర్చలు జరగనున్నాయి. ఇదొక్కటే కాదు ఇరుదేశాల మధ్య మొత్తం ఆరు కీలక ఒప్పందాలు మిగతా 2లో.

## అమెరికా 51వ రాష్ట్రంగా కెనడా

అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడాపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.

అమెరికా 51వ రాష్ట్రంగా కెనడా అవతరించడం గొప్ప ఆలోచనని అన్నారు.




వాషింగ్టన్ : అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడాపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా 51వ రాష్ట్రంగా కెనడా అవతరించడం గొప్ప ఆలోచనని అన్నారు. కెనడాలో నెలకొన్న మిగతా 2లో

## అమిత్ షాపై అట్రాసిటీ కేసు బుక్ చేయాలి



- పార్లమెంట్‌లో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి.
- తాజాగా, ఆయన వ్యాఖ్యలపై తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు.
- అమిత్ షాను వెంటనే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్:పార్లమెంట్‌లో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై మిగతా 2లో

## ఏడాదికి 30లక్షల కొత్త ఆయకట్టుకు నీళ్లు

**రేషన్ కార్డుదారులకు భారీ గుడ్ న్యూస్..**
**అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన**

రాష్ట్రంలో గత ప్రభుత్వంలో పదేళ్లలో 1.81లక్షల కోట్లు ఖర్చు చేశారని.. ఎక్కువ ఖర్చుతో తక్కువ ఆయకట్టు తెచ్చారని, మా ప్రభుత్వం తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరందించేలా ప్రయత్నం చేస్తున్నామని ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

అసెంబ్లీలో ఇరిగేషన్ శాఖపై చర్చకు ఆయన సమాధానమిచ్చారు.

బస్వాపురం రిజర్వాయర్ నిర్వాసితులకు గత ప్రభుత్వం 100కోట్ల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పెండింగ్ లో పెడితే తాము 50కోట్లు ఇప్పటికే విడుదల చేశామని, నిర్వాసితుల కోసం తీసుకోవాల్సిన చర్యలన్ని పూర్తి చేస్తామన్నారు.

కాలువ హైవే క్రాసింగ్ పరిశీలన చేస్తున్నామన్నారు.

గంధమల్ల ప్రాజెక్టును 1.5టీఎంసీకి తగ్గించి పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు.

దేవాదుల కాల్వను పూర్తి చేయిస్తామని, స్టేషన్ ఘనపూర్ వద్ద 120కోట్లు మంజూరు చేశామని తెలిపారు.

సంక్రాంతి తరువాత రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని వెల్లడించారు.

ఇందుకు సంబంధించి ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు.

అదేవిధంగా రేషన్ బియ్యాన్ని ఎవరైనా అక్రమంగా తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

హైదరాబాద్:రాష్ట్రంలో గత ప్రభుత్వంలో పదేళ్లలో 1.81లక్షల కోట్లు ఖర్చు చేశారని..




ఎక్కువ ఖర్చుతో తక్కువ ఆయకట్టు తెచ్చారని, మా ప్రభుత్వం తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరందించేలా ప్రయత్నం చేస్తున్నామని ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఇరిగేషన్ శాఖపై చర్చకు ఆయన సమాధానమిచ్చారు. తమ ప్రభుత్వం ఏడాదికి కొత్తగా 30లక్షల ఆయకట్టుకు సాగునీరందించే లక్ష్యంతో తగిన ప్రణాళికలతో ముందుకెలుతున్నామన్నారు. బస్వాపురం రిజర్వాయర్ నిర్వాసితులకు గత ప్రభుత్వం 100కోట్ల మిగతా 2లో

### మరణం బడుగుల సాహిత్య రంగానికి తీరని లోటు.. సీఎం రేవంత్ సంతాపం



హైదరాబాద్:తెలంగాణ జానపద కళాకారుడు పస్తం మొగిలయ్య మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి మిగతా 2లో

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

**రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ**

**మొగులన్నా.. నీ పాట తెలంగాణ బలగాన్ని మళ్లీ చాటింది**

**అదానీపై కాంగ్రెస్ ద్వంద వైఖరిని ఎండగడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు.**

**కాంగ్రెస్ పార్టీ అదానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తోందా లేక ప్రజలను మోసం చేస్తున్నారా చెప్పాలని కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు.**



హైదరాబాద్:అదానీపై కాంగ్రెస్ ద్వంద వైఖరిని ఎండగడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు.కాంగ్రెస్ పార్టీ అదానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తోందా లేక ప్రజలను మోసం చేస్తున్నారా చెప్పాలని కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు. ఢిల్లీలో అదానీతో పోరాటం అంటూ మీరంటే.. తెలంగాణలో ప్రభుత్వం దోస్తీ చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. దీనిపై తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీని కేటీఆర్ కోరారు. లాహోస్ వేదికగా అదానీతో సీఎం రేవంత్ రెడ్డిమిగతా 2లో

## దేవుళ్లపై ఒట్లు తప్ప రేవంత్ ఏం చేశారు



- రైతుబంధు హామీలను గుర్తు చేసేందుకే ఆకుపచ్చ కండువాలు
- సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన రైతుబంధు హామీని నెరవేర్చనందుకు నిరసనగా.. హామీని గుర్తు చేసేందుకే ఈ రోజు ఆకుపచ్చ కండువాలతో శాసన మండలికి వచ్చామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతెలిపారు.
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఆకుపచ్చ కండువాలతో శాసనసభ, మండలికి రావడం పట్ల ఆమె స్పందించారు.

హైదరాబాద్:సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన రైతుబంధు హామీని నెరవేర్చనందుకు నిరసనగా..మిగతా 2లో

## హరీష్‌రావు ఏ హెూదాలో అడుగుతున్నారు

**సభలో చర్చ జరగకుండా అడ్డుకోవడం సరైంది కాదు.**

అసెంబ్లీ సమావేశాలు గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి.

అసెంబ్లీలో విపక్షాల తీరుపై స్పీకర్ గడ్డం ప్రసాద్ అసహనం వ్యక్తం చేశారు.

వెల్‌లోకి రావడం, నినాదాలు చేయడం సరికాదని స్పీకర్ సూచించారు.

హైదరాబాద్: అసెంబ్లీ సమావేశాలు గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో



విపక్షాల తీరుపై స్పీకర్ గడ్డం ప్రసాద్ అసహనం వ్యక్తం చేశారు. సభలో చర్చ జరగకుండామిగతా 2లో

## మంత్రులే ప్రశ్నలు అడిగితే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుంది

కేబినెట్ నిర్ణయం అంటే సమిష్టి నిర్ణయమని, క్వశ్చన్ అవర్‌లో ఒక మంత్రి మరొక మంత్రిని ప్రశ్న అడగడం ఏంటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు.

మంత్రులే ప్రశ్నలు అడిగితే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందన్నారు.

ఐదో రోజు అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి.

హైదరాబాద్: కేబినెట్ నిర్ణయం అంటే సమిష్టి నిర్ణయమని,



క్వశ్చన్ అవర్‌లో ఒక మంత్రి మరొక మంత్రిని ప్రశ్న అడగడం ఏంటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. మంత్రులే ప్రశ్నలు అడిగితే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందన్నారు. ఐదో రోజు అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. మిగతా 2లో

## ఆ దాడికి నేను ప్రత్యక్ష సాక్షిని



- ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు.
- రాహుల్ వ్యవహార శైలిపై స్పీకర్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

ఢిల్లీ: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై మిగతా 2లో

## మూలధన వృద్ధి... సమగ్రాభివృద్ధి...

పదేండ్లలో తెలంగాణ పెట్టుబడి వ్యయం 4 లక్షల కోట్లు

ఏడు రెట్లు పెరిగిన క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్

కరోనా కాలంలోనూ వెనుకడుగు వేయని రాష్ట్రం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు 12వ స్థానం

పదేండ్లలోనే 7 స్థానాలు పైకి..

ఆర్బీఐ నివేదిక వెల్లడి

పూర్తయిన పెండింగ్ ప్రాజెక్టులు.. పెరిగిన కనెక్టివిటీ

ప్రపంచంలో ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైనా ఆర్థికంగా బలపడాలంటే మూలధన వ్యయం (క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్) ఎంతో ముఖ్యం.

డబ్బును వివిధ రూపాల్లో పెట్టుబడి పెట్టి.. తద్వారా సంపదను సృష్టించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఇదే ప్రధాన మార్గం. మూలధన వ్యయంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచింది.కేంద్ర ప్రభుత్వం అడుగడుగునా ఇబ్బందులు పెడుతున్నా.. సొంత కాళ్లపై నిలబడి ఆర్థికంగా అభివృద్ధి చెందింది. అన్ని మార్గాల్లో వచ్చిన ఆదాయంలో సింహభాగం మూలధన వ్యయం కింద



ఖర్చు చేసింది.క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్‌లో.. 2014లో దేశంలో 12వ స్థానం ఉన్న తెలంగాణ 2023-24 బడ్జెట్ లెక్కల ప్రకారం ఐదో స్థానంలో నిలిచింది.దీనిని బట్టే ఏటేటా పెట్టుబడి వ్యయం ద్వారా సంపద సృష్టిస్తూ.. తిరిగి పెట్టుబడి రూపంలో పెట్టిందని స్పష్టం అవుతున్నది.

హైదరాబాద్, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ): ప్రణాళికాబద్ధమైన రహదారుల నిర్మాణం, నిర్వహణ రాష్ట్ర ప్రగతికి దన్నుగా మిగతా 2లో

## నా వ్యాఖ్యల్ని వక్రీకరించారు



నూతన సచివాలయం పక్కనే కొత్త అసెంబ్లీ భవనం నిర్మిస్తే బాగుంటుందన్న తన వ్యాఖ్యలను వక్రీకరించారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు.

హైదరాబాద్:నూతన సచివాలయం పక్కనే కొత్త అసెంబ్లీ భవనం నిర్మిస్తే బాగుంటుందన్న తన వ్యాఖ్యలను వక్రీకరించారని కాంగ్రెస్ ఎమ్మెల్యే మిగతా 2లో

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం - 20 - డిసెంబర్- 2024

# మూలధన వృద్ధి...సమగ్రాభివృద్ధి...

మొదటి పేజి తరువాయి

నిలుస్తుందని కేసీఆర్ ప్రభుత్వం గుర్తించింది. అందుకే రహదారుల అభివృద్ధిపై ప్రధానంగా దృష్టిపెట్టింది. రోడ్ నెట్వర్క్ను పెంచితే కలిగే ప్రయోజనాలపై లోతుగా అధ్యయనం చేసింది. రహదారుల అభివృద్ధిపైనే మిగతా రంగాల ప్రగతి ఆధారపడి ఉంటుందని అంతర్జాతీయంగా వినిపిస్తున్న సూత్రం. అందుకే కేసీఆర్ ప్రభుత్వం క్షేత్రస్థాయి రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చింది. గ్రామాల నుంచి మండల కేంద్రాలకు సింగిల్లైన్ డాంబర్ రోడ్లు, మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు కనీసం డబుల్లైన్ డాంబర్ రోడ్లు, జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్కు నాలుగు లైన్ల రోడ్లు వేయాలని నిర్ణయించి.. అమలు చేసింది. ప్రధానంగా నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లోనూ రూ.634 కోట్ల ఖర్చుతో 426 కిలోమీటర్ల పొడవైన రహదారులు, 22 బ్రిడ్జీలను నిర్మించింది. తెలంగాణ ఏర్పడేనాటికి రాష్ట్రంలో జాతీయ రహదారులు 2,511 కిలోమీటర్లు, రాష్ట్ర రహదారులు 4,983 కిలోమీటర్లు మాత్రమే ఉండేవి. గత సంవత్సరం నాటికి రాష్ట్రంలో రోడ్ నెట్వర్క్ ఏకంగా 32,717 కిలోమీటర్లకు పెరిగింది. ఇందులో రాష్ట్ర రహదారులు 27,734 కిలోమీటర్లు జాతీయ రహదారులు 4,983 కిలోమీటర్లకు పెరిగాయి. పదేండ్లలో 23 ఆర్వోబీలు, ఆర్యూబీలను నిర్మించింది. ఫలితంగా ప్రజలకు కనెక్టివిటీ పెరగడంతోపాటు పంట ఉత్పత్తులను, పారిశ్రామిక ఉత్పత్తులను వేగంగా డెలివరీ చేసే అవకాశం లభించింది.

కరోనా కాలంలోనూ తగ్గలేదు

2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మందగమనం మొదలైంది. ఇదే సమయంలో కరోనా విజృంభించి, ప్రపంచం మొత్తం ఆర్థికంగా కుదేలైంది. దేశంలోనూ ఆర్థిక వృద్ధి మందగించింది. అయినా తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గలేదు.మూలధన వ్యయం కింద ప్రాజెక్టులు కొనసాగించేందుకే మొగ్గు చూపింది. ప్రజలకు ఉపాధి కల్పించడంతోపాటు ఆస్తులు సృష్టించడం సాధ్యమని నమ్మింది. కరోనా కష్టపెట్టిన 2019-20 ఆర్థిక సంవత్సరంలోనూ రూ.34,051 కోట్లు, ఆ మరుసటి సంవత్సరం రూ.34, 327 కోట్లు పెట్టుబడి వ్యయానికి కేటాయించారు. ఈ నిధులతో కీలకమైన సాగునీటి ప్రాజెక్టులు, రోడ్ల నిర్మాణం వంటి వసతులు వంటివి కల్పించారు. ఫలితంగా పనులు వేగంగా కొనసాగి, ప్రాజెక్టులు పూర్తయ్యాయి.

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి

తెలంగాణ ఏర్పడేనాటికి 20 లక్షల ఎకరాలకే సాగునీరు అందేది. పదేండ్ల తర్వాత 1.03 కోట్ల ఎకరాలకు సాగునీరు అందించే స్థాయికి తెలంగాణ ఎదిగింది. ఇందుకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతోపాటు అనేక పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడం, కొత్త ప్రాజెక్టులు చేపట్టి విజయవంతంగా సాగునీరు అందించడం, చెరువుల పునరుద్ధరణ, చెక్డ్యామ్ల నిర్మాణం వల్లే సాధ్యం అయ్యింది.మిషన్ కాకతీయ ద్వారా 27,325 చెరువులను పునరుద్ధరించింది. ఇందుకు దాదాపు రూ.9వేల కోట్లు వెచ్చించింది. ఫలితంగా 9.61 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం పెరిగింది. రూ.3,850 కోట్లతో 1,200 చెక్డ్యామ్ల నిర్మాణం చేపట్టింది. 638 చెక్డ్యామ్లను పూర్తి చేయడంతో 1.25 లక్షల ఎకరాలకు సాగునీటి భరోసా లభించింది. భూగర్భ జలాలు పెరిగాయి. మరో రూ.316.67 కోట్లు వెచ్చించి కాలువలు, తూములకు మరమ్మతులు చేసింది. తెలంగాణ ఏర్పాటుకు ముందు పదేండ్లు, ఏర్పాటు తర్వాత పదేండ్లలో చేసిన ఖర్చు, జరిగిన అభివృద్ధిని చూస్తే అర్థం అవుతుంది.

తెలంగాణ ఏర్పాటుకు ముందు..

2004-14 మధ్య ఇరిగేషన్ ప్రాజెక్టులకు వెచ్చించిన నిధులు బీ 38,405.12 కోట్లు, కొత్తగా వచ్చిన ఆయకట్టు బీ 5.71 లక్షల ఎకరాలు, తెలంగాణ ఏర్పాటు తర్వాత.. పదేండ్లలో ప్రాజెక్టులపై వెచ్చించిన మొత్తం బీ 1,64,210 కోట్లు, 2014-23 మధ్య సాగులోకి తీసుకొచ్చిన ఆయకట్టు బీ17.23 లక్షల ఎకరాలు

విద్యుత్తు సరఫరా మెరుగు

ఉమ్మడి రాష్ట్రంలో కరంటు కోతలతో సామాన్య ప్రజల నుంచి బడా పారిశ్రామికవేత్తల వరకు రోడ్ల మీద ధర్నాలు చేసిన పరిస్థితి. జనరేటర్లు రాజ్యమేలాయి. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. విద్యుత్తు వ్యవస్థాపక సామర్థ్యాన్ని పెంచడంతోపాటు సరఫరాను మెరుగుపరిచింది.ఇందుకోసం రూ.39,321 కోట్లు ఖర్చు చేసింది. కొత్తగా 1,062 సబ్స్టేషన్లు (33/11 కేవీ), 3.89 లక్షల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు, 1.83 లక్షల కిలోమీటర్ల డిస్ట్రిబ్యూషన్ లైన్లు ఏర్పాటు చేసింది. ఫలితంగా ఇండ్లకు, వ్యవసాయానికి, పరిశ్రమలకు 24 గంటల విద్యుత్తు సరఫరా సాధ్యం అయ్యింది. 2021-22లో దేశంలోనే అత్యధిక తలసరి విద్యుత్తు వినియోగం ఉన్న రాష్ట్రంగా నిలిచింది.

స్థాపిత విద్యుత్తు సామర్థ్యం ఇలా..

తెలంగాణ ఏర్పడేనాటికి 7,778 మెగావాట్లు, 2023 మే నాటికి18,567 మెగావాట్లు

మౌలిక వసతులకు పెద్దపీట

కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రానికి వచ్చిన ఆదాయంతోపాటు అప్పుల రూపంలో తెచ్చిన నిధులను కలిపి మూలధన వ్యయం కింద మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసింది. ఆస్తులను సృష్టించింది. దీంతో అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మాణం పూర్తి చేసుకున్నాయి.

చెరువులు బాగు పడ్డాయి.

దాదాపు 23వేల కిలోమీటర్ల మేర రాష్ట్ర రహదారులు నిర్మితమయ్యాయి. హైదరాబాద్లో నూతన సచివాలయం, జిల్లాల్లో సమీకృత కలెక్టరేట్లు, హైదరాబాద్ చుట్టూ టిమ్స్ సూపర్ స్పెషాలిటీ దవాఖానలు, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, అమర వీరుల స్తూపం, రైతు వేదికలు, మెడికల్కాలేజీలు%౫% ఇలా అనేక నిర్మాణాలు చేపట్టింది. ఇలా కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లలో మూలధన వ్యయం కింద రూ.4 లక్షల కోట్ల వరకు వ్యయం చేసి.. అంతకు ఐదారు రెట్ల విలువైన ప్రాజెక్టులు, భవనాల రూపంలో ఆస్తులను సృష్టించింది. తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయి.

ఆదాయమూ పెరిగింది..

క్యాపిటల్ ఎక్స్పెండేచర్ రూపంలో రూ.వేలాది కోట్లు ఖర్చు చేసి సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, ఫ్లైఓవర్లు, విద్యుత్తు సరఫరా వ్యవస్థను మెరుగుపరచడం, భవనాల నిర్మాణం వంటి అనేక ప్రాజెక్టులు చేపట్టింది. ఫలితంగా వ్యవసాయం, అనుబంధ రంగాలు, పరిశ్రమలు.. ఇలా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధ్యం అయ్యింది. ఇది రాష్ట్ర ఆదాయాన్ని మెరుగుపరిచింది. ఇందు %ఓ%కు సొంత పన్నుల రాబడి పెరగడమే ఉదాహరణ. ప్రజ ల కొనుగోలు శక్తి, రాష్ట్రంలో వ్యాపార కార్యకలాపాలు పెరిగాయనడానికి దీనిని ప్రతీకగా భావిస్తుంటారు. వ్యవసాయం, ఉద్యోగం, ఉపాధి.. ఇలా ఏదో ఒక రూపంలో ప్రజలకు ఆదాయం పెరిగితేనే కొనుగోళ్లు పెరుగుతాయి. రాష్ట్రంలో అన్ని రకాల సదుపాయాలు ఉంటేనే పెట్టుబడులు వచ్చి పరిశ్రమలు, జాతీ య, అంతర్జాతీయ కంపెనీలు, వాణిజ్య సంస్థలు తరలివచ్చి, వాటి ద్వారా పన్ను ఆదాయం పెరుగుతుం ది. తెలంగాణ ఏర్పడేనాటికి సొంత పన్నుల ఆదాయం కేవలం రూ.29వేల కోట్లు ఉండే ది. కానీ పదేండ్లలోనే రూ.1.36 లక్షల కోట్లకు పెరిగింది. అంటే నాలు గు రెట్లకుపైగా వృద్ధి నమోదైంది.సొంత పన్నుల రాబడిలో తెలంగాణ వృద్ధి ఇలా (రూ.కోట్లలో)

ఏడు రెట్లు పెరుగుదల

స్వరాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మౌలిక వసతుల కల్పనపై దృష్టిపెట్టింది. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో రాష్ట్ర బడ్జెట్ రూ.లక్ష కోట్లు మాత్రమే ఉండేది.

ఆదాయమూ అంతంతే.

2014-15లో రాష్ట్ర సొంత పన్నుల రాబడి రూ.29,288 కోట్లు మాత్రమే. ఈ నేపథ్యంలో మొదటి సంవత్సరం క్యాపిటల్ ఎక్స్పెండేచర్గా రూ.11,583 కోట్లు మాత్రమే కేటాయించారు. ఆ తర్వాత ఏటేటా మూలధన వ్యయాన్ని పెంచారు. ఆస్తుల కల్పన, తద్వారా ఆదాయం పెంపుపై దృష్టిసారించారు. ఈ ప్రయత్నాలు ఫలించి ఏటేటా రాష్ట్ర రాబడి పెరుగుతూ వచ్చింది. దీంతో దానికి తగ్గట్టే క్యాపిటల్ ఎక్స్పెండేచర్ను పెంచారు. పదేండ్లలోనే మూలధన వ్యయం దాదాపు ఏడు రెట్లు పెరిగింది.2023-24 నాటికి క్యాపిటల్ ఎక్స్పెండేచర్గా రూ.78,611 కోట్లు కేటాయించారు.మొత్తంగా పదేండ్లలో రూ.4.04 లక్షల కోట్లను మూలధన వ్యయం కింద ఖర్చు చేసినట్టు ఆర్బీఐ నివేదిక స్పష్టంచేసింది.అత్యధిక మూలధన వ్యయం కేటాయిస్తున్న రాష్ట్రాల్లో 2014-15లో తెలంగాణ 12వ స్థానంలో నిలిచింది.2023-24 నాటికి ఐదో స్థానానికి పెరిగింది.

వృద్ధిరేటులో దేశంలోనే అగ్రస్థానం

ఆర్బీఐ గణాంకాల ప్రకారం మూలధన వ్యయం వృద్ధిరేటులో తెలంగాణ అగ్రస్థానంలో ఉన్నది. 2014-15తో పోల్చితే 2023-24 నాటికి రాష్ట్ర మూలధన వ్యయం 580% పెరిగింది. దేశంలోని మిగతా పెద్ద రాష్ట్రాల్లో ఇదే అత్యధికం. ఈ క్రమంలో బీజేపీ పాలిత రాష్ట్రాలను సైతం తెలంగాణ దాటేయడం విశేషం. గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలన్నీ తెలంగాణ వెనుకే నిలిచాయి.

ఇతర మౌలిక వసతులు..

30 జిల్లాల్లో సమీకృత జిల్లా కార్యాలయ సముదాయాలను నిర్మించేందుకు రూ.1,650 కోట్లను కేటాయించింది. 20 జిల్లాల్లో పనులు పూర్తి కాగా, 10 జిల్లాల్లో పనులు కొనసాగుతున్నాయి.218.44 కోట్లతో కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారుల నివాసగృహాలను 25 జిల్లాల్లో చేపట్టింది.రూ.617 కోట్లతో కొత్త సచివాలయం నిర్మించింది.బంజారాహిల్స్లో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన కమాండ్ కంట్రోల్ సెంటర్ను రూ.585 కోట్లతో నిర్మించింది.హుస్సేన్సాగర్ ఒడ్డున రూ.146.50 కోట్లతో 125 అడుగుల అంబేదర్ విగ్రహం ఏర్పాటు చేసింది. ఇది తెలంగాణకు కీర్తిని తేవడంతోపాటు పర్యాటక ప్రాంతంగా మారింది.రూ.177.50 కోట్లతో హైదరాబాద్లోని లుంబినీపార్కులో తెలంగాణ అమరవీరుల స్మారకాన్ని నిర్మించారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే


పెట్టుబడుల ఒప్పందం చేఘకున్నారని గుర్తు చేశారు.స్కిల్ యూనివర్సిటీకి రూ.100కోట్ల విరాళం తీసుకున్నారని, ఇది వారి క్విడ్ ప్రోకోగా ఉందని, దీనిపై బీఆర్ఎస్ నిలదీయడంతో చెక్కు రిటర్న్ చేశారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి కూడా అదానీ ప్రతినిధులతో ల్యాండ్ సెటిల్ మెంట్లపై భేటీ అయ్యారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అదానీ పట్ల కాంగ్రెస్ వైఖరికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, కాంగ్రెస్ లో ఉంటూ బీజేపీ, వారి కార్పోరేట్ మిత్రులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని దీనిపై మీరు తెలంగాణ సమాజానికి స్పష్టతనివ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పురపాలక, జీహెచ్ఎంసీ, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుల్లో ఈ అంశం లేదని చెప్పారు. మూడు బిల్లులకు బీఆర్ఎస్ తరఫున సవరణలు ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. తమ సవరణలను ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అసరమైతే సభలో డివిజన్కు కూడా పట్టుబడుతామని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. నవంబర్లోగా కులగణన పూర్తి చేస్తామని అధికారపార్టీ చెప్పిందన్నారు. కులగణనపై తేల్చకుండా చట్ట సవరణకు అసెంబ్లీలో ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 శాతానికిపైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తున్నారని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లు ప్రస్తావించకపోవడం బీసీలను మోసం చేయడమేనని ఆరోపించారు. ప్రముఖ జానపద కళాకారుడు బలగం మొగులయ్య మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖు=%) సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పాటకు చలించని హృదయం లేదన్నారు. పాట ద్వారా తెలంగాణ ప్రేమైక జీవనాన్ని ఆవిష్కరించారని చెప్పారు. మాయమైపోతున్న కుటుంబ సంబంధాలను మళ్లీ గుర్తుచేశారన్నారు. మొగులయ్య మరణించినా పాట రూపంలో బతికే ఉంటారని చెప్పారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.'నీ పాటకు చెమర్చని కళ్ళు లేవు, చలించని హృదయం లేదు. నీ పాట ద్వారా తెలంగాణ ప్రేమైక జీవనాన్ని ఆవిష్కరించావ్. మాయమైపోతున్న కుటుంబ సంబంధాలను మళ్లీ గుర్తు చేసింది. మొగులన్నా.. నీ పాట తెలంగాణ బలగాన్ని మళ్లీ చాటింది. మానవీయకోణాన్ని ఆకాశమంత ఎత్తులో నిలిపింది.

# హరీష్‌రావు ఏ హెూదాలో అడుగుతున్నారు

మొదటి పేజి తరువాయి

అడ్డుకోవడం సరైంది కాదని అన్నారు. సభలో ప్లకార్డులు ప్రదర్శించొదని స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆదేశించారు. వెల్లోకి రావడం, నినాదాలు చేయడం సరికాదని స్పీకర్ సూచించారు. మనం పెట్టుకున్న రూల్స్ మనమే ఉల్లంఘించడం సరికాదని స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు.సభలో ప్రశ్నోత్తరాల సమయం కొనసాగుతుంది. క్వశ్చన్ అవర్లో ఒక మంత్రి మరొక మంత్రిని ప్రశ్న అడగడం ఏంటని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నోత్తరాల్లో మాట్లాడటంపై హరీష్ రావు తీవ్ర అభ్యంతరం తెలిపారు. హరీష్‌రావు ఏ హెూదాలో అడుగుతున్నారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. హరీష్ రావు అందరిలాగే ఎమ్మెల్యే అని.. ఎల్వోపీ లీడర్ సభకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. హరీష్ రావు ఎల్వోపి కాదు.. డిప్యూటీ లీడర్ కూడా కాదని చెప్పారు. ఆయనకు పదే పదే మాట్లాడే అవకాశం ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. హరీశ్‌రావు ఏ హెూదాలో మాట్లాడుతున్నారో చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిలదీశారు.తెలంగాణలో అసెంబ్లీలో నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. మంత్రి కోమటిరెడ్డి, హరీష్‌రావు మధ్య మరోసారి మాటల తూటాలు పేలాయి. హరీష్‌రావు ఏ హెూదాలో ప్రశ్నలు అడుగుతున్నారని కోమటిరెడ్డి వ్యాఖ్యలు చేశారు. దీంతో, పొలిటికల్ హీట్ నెలకొంది.తెలంగాణలో ఐదో రోజు అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. గురువారం సభ ప్రారంభమైన కాసేపటికే ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాలోని నీటి సమస్యలు చెప్పారు. అనంతరం, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు స్పందిస్తూ.. ఒక మంత్రి లేచి మరో మంత్రిని ప్రశ్నలు అడిగితే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందన్నారు. ఎక్కువ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీదే మూసీ పాపం. కాళేశ్వరం జలాలను నల్లగొండకు అందించామన్నారు. దీంతో, కోమటిరెడ్డి.. హరీష్ వ్యాఖ్యలు మండిపడ్డారు.అనంతరం, మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. అసలు హరీష్‌రావు ఎవరు?. డిప్యూటీ లీడర్‌నా? ఎమ్మెల్యేనా? ఏ హెూదాలో మాట్లాడుతున్నారు?. ఆయనకు అడిగే హక్కు లేదు. ప్రతిపక్ష నేత కేసీఆర్ ఎక్కడున్నారు? తెలంగాణ ప్రజలను ఆయన అవమానపరచడమే అవుతుంది. నల్గొండ ప్రజల కడుపులో ఆవేదన ఎలా ఉంటుందో చెప్పాను. డబ్బున్న వాళ్లు హైదరాబాద్ వచ్చారు. లేని వాళ్లు అక్కడ ఇబ్బందులు పడుతున్నారు. ఆయనకు నల్గొండ గురించి, నా గురించి మాట్లాడే హక్కు లేదు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ మూసీని పట్టించుకోలేదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. బుధవారం కూడా సభలో వీరిద్దరి మధ్య మాటల యుద్ధం నడిచిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. అంతకుముందు, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినూత్న నిరసన తెలిపారు. రైతు సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ బీజేపీ నేతలు ఎడ్ల బండ్లపై అసెంబ్లీకి వచ్చి నిరసన ప్రదర్శన చేపట్టారు

# మంత్రులే ప్రశ్నలు అడిగితే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుంది





ప్రశ్నోత్తరాల్లో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ జిల్లాలోని నీటి సమస్యలను గురించి సంబంధిత మంత్రిని ప్రశ్నించారు. దీనిపట్ల హరీశ్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రశ్నోత్తరాల్లో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడటం ఏంటని, ఒక మంత్రి మరో మంత్రిని ప్రశ్నించడం ఏంటన్నారు. కొత్త సంస్కృతిని సభలో తీసుకురావద్దని స్పీకర్‌ను కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కోమటిరెడ్డి మంత్రిగా ఉన్నారని, వారి హయాంలోనే మూసీ మురికి కూపంగా మారిందన్నారు. అప్పుడు వారు సరిగ్గా చేసిఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పారు.అయితే ఏ హెూదాలో అడుగుతున్నారని హరీశ్‌రావును మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. ఆయనకు అడిగే హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు సూచించారు. అనంతరం హరీశ్ మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అతిఎక్కువ పాలించింది కాంగ్రెస్ పార్టీ. నేడు మూసీ వల్ల నల్లగొండ జిల్లా ప్రజలు బాధపడుతున్నారంటే దానికి ప్రధాన ముద్దాయి కాంగ్రెస్ పార్టీయే నన్నారు. ఎస్ఆర్ఎస్పీ స్టేజ్ 2 పనులు పూర్తిచేసి కాళేశ్వరం జలాలను నల్లగొండ జిల్లా, సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ ప్రజలకు అందించేదే బీఆర్ఎస్ పార్టీ అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందే, తాము ఏం చేశామో చర్చ పెట్టాలన్నారు. ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నకు సూటిగా జవాబు వచ్చినట్లయితే పది ప్రశ్నలకు ఆన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతిరోజు మూడు నాలుగు ప్రశ్నలకే సభాసమయం సరిపోతుందని, ఒక్కో ప్రశ్నకు సూటిగా సమాధానం వచ్చేలా చూడాలన్నారు. మంత్రులు లేచి రాజకీయ ప్రసంగాలు చేస్తే తాము కల్పించుకోవాల్సి వస్తుందన్నారు. అలాంటి వాటికి మరోసారి అవకాశం ఇవ్వొద్దని స్పీకర్‌ను కోరారు.

# నా వ్యాఖ్యల్ని వక్రీకరించారు





కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు .అసెంబ్లీ లాబీలో మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ అంటే నాకు గౌరవమని, ఆయన లెజెండరీ నాయకుడని.. ఆయనంటే అందరికీ అభిమానమని కొనియాడారు. తాను ఎన్టీఆర్ ఘాట్ తొలగించి కొత్త అసెంబ్లీ కట్టాలని అన్నట్లుగా నేను అనని మాటల్ని అన్నానని వక్రీకరించి దుష్ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నా ఎదుగుదలను అడ్డుకునే కుట్ర జరుగుతుందని, దయచేసి మరోసారి ఇలాంటి అబద్ధపు ప్రచారాలు పునరావృతం కాకుండా చూడాలని మీడియా సోదరులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వచ్చినా 10 ఏళ్ళ తరువాత కూడా ఆంధ్రమీడియా తెలంగాణ రాజకీయాలను శాసించాలని చూస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. దీనిని మేము ఏ మాత్రం ఒప్పుకోబోమన్నారు. ఎన్టీఆర్ అంటే మాకు గౌరవం ఉందని కానీ ఆంధ్ర మీడియా నా మాటలను వక్రీకరించిందని ఆరోపించారు. కొందరు మమ్మల్ని వివరణ అడుగుతున్నారని, మాకు కూడా ఆత్మ గౌరవం ఉందని స్పష్టం చేశారు.

# త్వరలో మానస సరోవర యాత్ర?

కుదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**భారత్, చైనా ప్రత్యేక ప్రతినిధులు భేటీ**

భారత సరిహద్దుల్లోని తూర్పు లడఖ్ వద్ద ఘర్షణల కారణంగా భారత్, చైనాల మధ్య దాదాపు ఐదేళ్లుగా ద్వైపాక్షిక సంబంధాలు నిలిచిపోయాయి. ఇటువంటి తరుణంలో తిరిగి సంబంధాల పునరుద్ధరణకు ఇరు దేశాలూ ముందుకు వచ్చాయి. తాజాగా బీజింగ్లో భారత్, చైనా ప్రత్యేక ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీకి భారత్ నుంచి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ సారథ్యం వహించారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో శాంతి స్థాపనకు రోడ్ మ్యాప్, ఇరు దేశాల సంబంధాల బలోపేతానికి ఆరు సూత్రాల ప్రణాళిక అమలు చేయాలనే నిర్ణయం తీసుకున్నారు. టిబెట్ మీదుగా కైలాస మానసరోవర యాత్ర పునరుద్ధరణ, నదీజలాలకు సంబంధించిన సమగ్ర వివరాలను పంచుకోవడం, పరస్పరం వాణిజ్య సహకారం మొదలైన అంశాలపై ఇరుదేశాల ప్రతినిధులు ఏకాభిప్రాయానికి వచ్చారు.

# అమెరికా 51వ రాష్ట్రంగా కెనడా

మొదటి పేజి తరువాయి

రాజకీయ అనిశ్చితి కారణంగా చాలా మంది కెనడియన్లు ఈ ఆలోచనను స్వాగతిస్తున్నారని ట్రూత్ సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యానించారు. పన్నులు, సైనిక రక్షణపై భారీ మొత్తంలో ఆదా అవుతుంది. అందుకే చాలా మంది కెనడియన్లు కెనడా 51వ రాష్ట్రంగా మారాలని కోరుకుంటున్నారు ' అని ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా పోస్ట్ చేశారు.దీనికి తోడు కెనడా మార్కెట్ రిసెర్చ్, ఎన్నికల నిర్వహణ సంస్థ ఈ వారం లెగర్ పబ్లిక్ ఒపీనియన్ సర్వేలో 13 శాతం మంది కెనడియన్లు సైతం కెనడా దేశం అమెరికాలో కలిపితేనే బాగుంటుందన్న అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# అమిత్ షాపై అట్రాసిటీ కేసు బుక్ చేయాలి

కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి.తాజాగా, ఆయన వ్యాఖ్యలపై తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. అమిత్ షాను వెంటనే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కేంద్ర హెూంమంత్రి అమిత్ షాపై అట్రాసిటీ కేసు బుక్ చేయాలని మంత్రి పొన్నం ప్రభాక్టర్ డిమాండ్ చేశారు.అంబేద్కర్పై బీజేపీ స్టాండ్ ఎంటో అమిత్ షా బయట పెట్టారని ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించాలని అన్నారు.

# దేవుళ్లపై ఒట్లు తప్ప రేవంత్ ఏం చేశారు

హామీని గుర్తు చేసేందుకే ఈ రోజు ఆకుపచ్చ కండువాలతో శాసన మండలికి వచ్చామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు.బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఆకుపచ్చ కండువాలతో శాసనసభ, మండలికి రావడం పట్ల ఆమె స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి 2024ఏప్రిల్ 20వ తేదీన ఏడుపాయల దుర్గమ్మ సాక్షిగా, 21వ తేదీన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా, 22వ తేదీన బాసరసరస్వతి అమ్మవారి మీద, 23న జోగులాంబ అమ్మవారిపైన, 24వ తేదీన రామప్ప దేవాలయం శివయ్య సాక్షిగా, మే 9వ తేదీన ఆర్మూర్ సుద్దలగుట్ట దేవుడి సాక్షిగా రైతులకు రైతుబంధు వేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని వెల్లడించారు.

# ఆ దాడికి నేను ప్రత్యక్ష సాక్షిని

చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. రాహుల్ వ్యవహార శైలిపై స్పీకర్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. అంబేద్కర్ పేరిట కాంగ్రెస్ చేసిన నీచ రాజకీయాల నిరసిస్తూ ఎన్డీఏ ఎంపీలు శాంతియుతంగా, పార్లమెంట్‌లో నిరసన తెలిపారని గుర్తుచేశారు. ఇవాళ(గురువారం) పార్లమెంట్ వేదికగా రఘునందన్‌రావు మీడియా పాయింట్‌లో మాట్లాడారు.ఒక చేతిలో రాజ్యాంగం పట్టుకుని, పక్కన దౌర్జన్యం చేసే వాళ్లను పెట్టుకొని.. సీనియర్లను, మహిళలను కూడా గౌరవించకుండా రాహుల్ గాంధీ వ్యవహరించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, ఎంపీ సారంగి గాయాలకు కారణమైన రాహుల్ గాంధీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అంబేద్కర్‌కు వారసులమని చెప్పే ప్రయత్నం చేస్తుందన్నారు.రెండుసార్లు అంబేద్కర్‌ని ఓడించిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తుచేశారు.ప్రత్యక్ష ఎన్నికల్లో అంబేద్కర్‌నీ ఓడించడమే కాకుండా, తమ కుటుంబానికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చుకుందని మండిపడ్డారు. ఈ దేశ రాజ్యాంగ నిర్మాతకు అంబేద్కర్‌కు మాత్రం ఎందుకు భారతరత్న ఇవ్వలేదని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ నేతలు బీఆర్ అంబేద్కర్ వారసులమని చెప్పుకుంటున్నారని ధ్వజమెత్తారు. అంబేద్కర్ నడయాడిన ప్రాంతాలను పంచ తీర్థ్‌గా బీజేపీ సర్కార్ అభివృద్ధి చేసిందని తెలిపారు. పార్లమెంట్‌లో జరిగిన దాడికి తాను ప్రత్యక్ష సాక్షిని అని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు.

# ఏడాదికి 30లక్షల కొత్త ఆయకట్టుకు నీళ్లు

మొదటి పేజి తరువాయి

ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పెండింగ్ లో పెడితే తాము 50కోట్లు ఇప్పటికే విడుదల చేశామని, నిర్వాసితుల కోసం తీసుకోవాల్సిన చర్యలన్ని పూర్తి చేస్తామన్నారు. కాలువ హైవే క్రాసింగ్ పరిశీలన చేస్తున్నామన్నారు. గంధమల్ల ప్రాజెక్టును 1.5టీఎంసీకి తగ్గించి పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు.దేవాదుల కాల్వను పూర్తి చేయిస్తామని, స్టేషన్ ఘనపూర్ వద్ద 120కోట్లు మంజూరు చేశామని తెలిపారు. మలక్ పేట రిజర్వాయర్, శ్రీపాద ఎల్లంపల్లి పెండింగ్ పనులు పూర్తి చేయిస్తామన్నారు. చనాక కొరటా సహా ఎమ్మెల్యేలు కోరిన ప్రాజెక్టులు చేపడుతామని, భూసేకరణకు వారు చొరవ తీసుకోవాలని కోరారు. ఇరిగేషన్ శాఖను పదేళ్లుగా నిర్వీర్యం చేస్తే తాము 700మంది ఏఈలను భర్తీ చేశామని, 1800మంది లస్కర్లను నియమించడం ద్వారా బలోపేతం చేశామని తెలిపారు. మూసీ మూడుకాల్వల ద్వారా రెండేళ్లలో పనులు పూర్తి చేసి 60వేల ఎకరాలను నీరందిస్తామన్నారు. భూసేకరణ త్వరితగతిన జరిగితే ఏడాదిలోనే పూర్తి చేస్తామన్నారు. అయిటిపాముల లిఫ్టును పూర్తి చేయిస్తామని తెలిపారు.బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డితో స్విచ్ ఆన్ చేయించామని, వైఎస్ హయాంలో మొదలైన ఈ ప్రాజెక్టును బీఆర్ఎస్ పట్టించుకోలేదని, తాము భూసేకరణకు 70కోట్లు విడుదల చేశామని, ప్రధాన కాలువలను పూర్తి చేస్తామని చెప్పారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ రివైజ్ ఎస్టిమేట్ 4,650కోట్లతో కేబినెట్ ఆమోదించిందని, టీబీఎం మిషన్లు అమెరికా నుంచి తెప్పించి రెండేళ్లలో పనులు పూర్తి చేస్తామన్నారు. డిండి ఎత్తిపోతలకు నీటి కేటాయింపులను నెల రోజుల్లో ఫైనల్ చేస్తామని తెలిపారు. లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్ లకు భద్రతకు స్పెషల్ డ్రైవ్ చేపట్టి అదనపు అధికారులను నియమిస్తామని పేర్కొన్నారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు.ఇవాళ అసెంబ్లీ లో ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి తరువాత రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా రేషన్ బియ్యాన్ని ఎవరైనా అక్రమంగా తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కొత్త రేషన్ డీలర్ షాపులను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. ఒక కొత్త షాపులు వస్తే ప్రస్తుతం ఉన్న పాత డీలర్ షాపులపై ప్రభావం పడుతుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్తగా 4 వేలకు పైగా తండాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు అయ్యాయని వివరించారు. ఈ క్రమంలో అన్ని చోట్ల కాకుండా అవసరం అయిన చోట కొత్త రేషన్ షాపులను ఇవ్వాలని నిర్ణయించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారుఅన్ని ప్రాజెక్టులు పద్ధతి ప్రకారం పూర్తి చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. కాస్ట్ బెనిఫిట్ రేషియో చూసుకుని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రెండేళ్లలో టన్నెల్ పనులు పూర్తి చేస్తామని ప్రకటించారు. స్టేషన్‌ఘన్‌పూర్ కాల్వకు రూ.120 కోట్లు, త్వరలో టెండర్లు పిలుస్తామని అన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు భూసేకరణకు రూ.37 కోట్లు కావాల్సి ఉందని.. ఈవారంలోనే రూ.22 కోట్లు విడుదల చేస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. టన్నెల్ పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభం చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ బిల్లులపై చర్చ..

అసెంబ్లీ సమావేశాలు గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి మొదట గంట సేపు ప్రశ్నోత్తరాల సమయం కొనసాగుతుంది. అనంతరం భూ భారతి (ఆర్‌ఓఆర్) 2024 బిల్లుపై చర్చ జరుగుతుంది. ఈ బిల్లు సభలో ఆమోదం పొందుతుంది. అలాగే ఈ రోజు మరో మూడు కీలక బిల్లులను ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టనుంది తెలంగాణ మున్సిపాలిటీస్ చట్ట సవరణ బిల్లు.., జీహెచ్ఎంసీ చట్ట సవరణ బిల్లును సీఎం రేవంత్ రెడ్డి సభలో ప్రవేశపెడతారు. మంత్రి సీతక్క పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లును సభలో ప్రవేశపెడతారు. ఈ రెండు అంశాలపై సభలో లఘు చర్చ జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభకు గంట ముందుగానే వచ్చారు. గురువారం భూ భారతి, రైతు బరోసా తదితర అంశాలపై సభలో చర్చ ఉన్న నేపథ్యంలో పార్టీ నేతలు, అధికారులతో రేవంత్ రెడ్డి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు

# మరణం బడుగుల సాహిత్య రంగానికి తీరని లోటు.. సీఎం రేవంత్ సంతాపం

మొదటి పేజి తరువాయి

తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.బేడ బుడగ జంగాల జానపద కళారూపం 'శారద కథల' కు బహుళ ప్రాచుర్యం కల్పించి, ఆ కళకే గొప్ప బలగంగా నిలిచిన మొగిలయ్య మరణం బడుగుల సంగీత సాహిత్య రంగానికి తీరని లోటు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.వరంగల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన పస్తం మొగిలయ్య శారద తంబుర మీటుతూ, పక్కనే బుర్ర (డిక్కీ) వాయిస్తూ వారి సతీమణి కొమురమ్మ పలు చోట్ల ఇచ్చిన అనేక ప్రదర్శనలు వెలకట్టలేనివని తెలిపారు. తెలంగాణ ఆత్మను ఒడిసిపట్టిన "బలగం" సినిమా చివర్లో వచ్చే మొగిలయ్య పాట ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని గుర్తుచేశారు.ఈ బాధాకర సమయంలో పస్తం మొగిలయ్య సతీమణి కొమురమ్మతో పాటు వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి గురువారం ఒక ప్రకటనలో ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# అడవిని తలపిస్తున్న బిసి బాలుర వసతి గృహ నిర్మాణ భవనము

### సంవత్సరాల కాలంగా నిర్మాణ దశలోనే ఉన్న భవనం

### అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన నిర్మాణ భవనం



రాయచోటి – జనసముద్రం న్యూస్ డిసెంబర్,19: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలో నిర్మాణ దశలో ఉన్నటువంటి బిసి బాలుర వసతి గృహ నిర్మాణ భవనమును త్వరగతిన పూర్తిచేసి ఉపయోగం లోకి తీసుకురావాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ ,ఏరియా కార్యదర్శి కార్తీక్ నాయక్ లు డిమాండ్ చేశారు.స్థానిక రాయచోటి పట్టణంలోని ఆర్ఆర్ కళ్యాణ మండపం ఎదురుగా నిర్మాణ దశలో ఉన్నటువంటి బీసీ బాలుర వసతి గృహ భవనమును అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) గా పరిశీలించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతి గృహం ప్రారంభం అయినప్పటినుండి ఈ వసతి గృహంలో వేలాది మంది విద్యార్థులు చదువుకున్నారన్నారు. ఈ వసతి గృహంలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిచ్చారన్నారు . అలాంటి గొప్ప చరిత్ర కలిగినటువంటి ఈ వసతి గృహమును సంవత్సరాల కాలంగా నిర్మాణ దశలో ఉంచి అటు విద్యార్థులకు ఉపయోగంలోకి తీసుకురాలేకపోగా అసాంఘిక కార్యక్రమాలకు ఆ భవనము అడ్డాగా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వసతి గృహంలో ఉండవలసినటువంటి విద్యార్థులు ఊరు బయట పాత గురుకుల పాఠశాల కు సంబంధించినటువంటి భవనంలో ఉండటం వలన పాఠశాలకు వెళ్లడానికి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. వెంటనే బీసీ వసతి గృహ జిల్లా ఉన్నత అధికారులు స్పందించి నిర్మాణ దశలో ఉన్నటువంటి భవనమును అందుబాటు లోకి తీసుకువచ్చి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని వారు ఆకాంక్షించారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమా లను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాయచోటి ఏరియా నాయకులు లోకేష్ నవీన్ పాల్గొన్నారు.

# విద్యుత్ ను పొదుపు చేయండి భావితరాల వారికి ఆదర్శంగా నిలవండి

### నలంద హై స్కూల్ నందు విద్యార్థులకు విద్యుత్ పొదుపు పై అవగాహన కార్యక్రమం



లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ డిసెంబర్ 19 విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా లక్కిరెడ్డిపల్లి నలంద హై స్కూల్ యందు విద్యార్థులకు విద్యుత్ పొదుపు గురించి అవగాహన కార్యక్రమము సూపర్డెంట్ ఇంజనీర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగినది ఇందులో భాగంగా కళాశాల హెడ్మాస్టర్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ విద్యుత్ పొదుపు ఎంతో ఆవశ్య కమని విద్యార్థులందరూ దీని గురించి విధిగా తెలుసుకోవాలని విద్యార్థులకు తెలియ చేయడం జరిగింది డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగమణి స్వామి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారి ఇంటిలో జరిగే కార్యక్రమాలను విద్యుత్ వాడే పరికరాలను వాటిని సరిగా వాడి విధివిధానాలను విద్యార్థులకు విపులంగా వివరించడం జరిగింది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరినాథ్ మాట్లాడుతూ పిల్లలు భావితరాలకు పెన్నిధి వంటి వారిని వారు విద్యుత్ పొదు పులు ఇప్పటినుంచే అలవాటు చేసుకోవాలని తెలపడం జరిగింది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరబల్లి కిషోర్ గారు మాట్లాడుతూ విద్యుత్తు చాలా విలువైన వస్తువుని దాన్ని జాగ్రత్తగా పొదుపు చేస్తే మన డబ్బులు పొదుపు చేసినట్లు అవుతుందని మరియు పిల్లలకు చాలా చాలా విపులంగా విసుదీకరించడం జరిగినది ఈ కార్యక్రమము ఎగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యుగంధర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. దీనిలో లక్కిరెడ్డిపల్లె విద్యుత్ సిబ్బంది బాబ్జాన్ మల్లికార్జున వేణుగోపాల్ మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొనడం జరిగినది



## కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో డిఎస్పి ఇన్స్పెక్షన్.

జన సముద్రం న్యూస్ కారంపూడి డిసెంబర్ 19.

కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో గురువారం గురజాల డీఎస్పీ జగదీష్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. అనంతరం డీస్పీ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సాధారణ తనిఖీల్లో భాగంగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి జగదీష్ మాట్లా డుతూ ప్రజలతో పోలీసు సిబ్బంది కలిసిమెలిసి ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు గ్రామా ల్లో పర్య వేక్షిస్తూ ఉండాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండల న్నారు. ఈ కార్యక్రమం లో కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ.వీ . శ్రీనివాసరావు , కారం పూడి ఎస్సై టీ. వాసు, రెంటచింత ఎస్సై టీహెచ్. నాగార్జున కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సిబ్బంది, కారంపూడి పోలీస్ సిబ్బంది తదితరులు పాలుగోన్నారు.



## మైనార్టీ హక్కుల గురించి అవగాహన కల్పించాలి : గంధం మల్లయ్య



జన సముద్రం న్యూస్, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, డిసెంబర్ 19 కులం, జాతి, మతం ఎటువంటి వివక్ష లేకుండా మైనార్టీ హక్కుల గురించి అవగాహన కల్పించాలని వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య అన్నారు. డిసెంబర్ 18 మైనార్టీ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆయన పై వ్యాఖ్యలు చేశారు.



## మత్యకారుల గుడిసెను తగులబెట్టిన దుండగులు

విజయపురిసౌత్: జనసముద్రం న్యూస్, డిసెంబర్ 19.విజయపురిసౌత్ లోని టీ జంక్షన్ సమీపంలో చేపలు అమ్ముకునే నిరుపేద మత్యకారుణి గుడిసెను గుర్తుతెలియని దుండగులు బుధవారం అర్ధరాత్రి తగులబెట్టారు.వివరాల్లోకి వెళితే విజయపురిసౌత్ కు చెందిన ఎరిపల్లి బంగారమ్మ గత సంవత్సర కాలంగా సాగర్ టీ జంక్షన్ సమీపంలో గుడిసె లో చేప ముక్కలు వేపుడు చేసి అమ్ముకుంటూ జీవనం సాగిస్తోంది.బుధవారం అర్ధరాత్రి బంగారమ్మ గుడిసె దగ్ధం అవుతుండటం అక్కడ హైవే రహదారి పనులు చేసే కూలీలు గమనించారు.మంటలు ఆర్పే లోపే గుడిసె పూర్తిగా కాలి బూడిదైంది.30 వేల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితురాలు వాపోయారు.టీడీపీ సీనియర్ నేత,మాజీ మత్యకారుల సంఘం అధ్యక్షుడు ఎరిపల్లి వేంకటేశ్వర్లు గురువారం సంఘటనా స్థలాన్ని పరిశీలించి,బాధితురాలు బంగారమ్మ ను పరామర్శించారు.విషయాన్ని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని ఎరిపల్లి వెంకటేశ్వర్లు బాధితురాలికి హామీ ఇచ్చారు.



## అడవిని తలపిస్తున్న: జగనన్న కాలనీ ఇళ్ల స్థలాలు

రాజుపాలెం డిసెంబర్ 19( జన సముద్రం న్యూస్ ) : మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో జగనన్న కాలనీ ఇళ్ల స్థలాలు పెండింగ్లో ఉండిపోయాయి కొన్ని ప్రాంతాలలో ఇల్లు నిర్మించినప్పటికీ రాజుపాలెం గ్రామంలో మాత్రం అంతే పెండింగ్లో ఇల్లు కట్టకుండా నిలిచిపోయాయి ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు ఆ స్థలాలను పరిశీలన చేసి పట్టా తీసుకున్న లబ్ధిదారులకు ఇల్లు కట్టించి ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు



## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

జన సముద్రం న్యూస్ రెండుచింతల డిసెంబర్ 19. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె నగేష్ సూచించారు. గురువారం మండలంలోని మిట్టగుడిపాడు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ భూ సమస్యలపై రైతులకు అభ్యంతరాలు ఉన్నట్లయితే దరఖాస్తులు చేసుకుంటే వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. రైతుల నుంచి వచ్చిన 23 దరఖాస్తులను స్వీకరించి ఆన్ లైన్ చేశారు. మిట్టగుడిపాడు గ్రామ శివారులోని పట్టా నెంబర్ 208 , సర్వే నెంబర్ 282/1 లోని తన పొలంలో గత 15 సంవత్సరాలుగా నెలకొన్న భూ సమస్యకు సంబంధించి రీ సర్వే కోరుతూ రెంటచింతలకు చెందిన ఏచూరి వెంకటసైదయ్య ఈ సందర్భంగా గ్రామ సభలో రెవెన్యూ అధికారులకు దరఖాస్తు అందజేశారు. రీ సర్వే త్వరితగతిన చేపట్టి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.రెవెన్యూ సదస్సులో పాస్ బుక్ లకు సంబంధించి 4, 1బి-1, భూ సమస్యలకు సంబంధించి 23 దరఖాస్తులు వచ్చినట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఐ పల్లా రామకృష్ణ, సర్వేయర్ కల్యాణ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఇళ్ల మధ్యలో కాగితపు వ్యర్థాలు - పట్టించుకోని అధికారులు

రాజుపాలెం (జన సముద్రం ): మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో కాగితపు వ్యర్థాలు కవర్లు ఇళ్ల మధ్యలో పడవేస్తున్నారు వాటి వలన వచ్చే దుర్వాసన దోమ కాటు బారిన పడిన ప్రజలు ఆసుపత్రికి పరుగులు తీస్తున్నారు డెంగు, మలేరియా,, టైఫాయిడ్, వ్యాధులతో బాధపడుతున్నారుఈ పటికైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు పంచాయతీ సెక్రటరీ గ్రామ సర్పంచ్ ఆ వ్యర్థాలను తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని గ్రామ ప్రజల కోరుతున్నారు



## ఫ్రూట్స్ వ్యాపారి కొమెర శ్రీనివాసరావు మృతికి సంఘీభావం తెలిపిన టిడిపి నాయకులు, తోటి ఫ్రూట్స్ వ్యాపారులు

జనసముద్రం న్యూస్, డిసెంబర్ 19.పల్నాడుజిల్లా మాచర్ల పట్టణంలోని 21వ వార్డుకు చెందిన ఫ్రూట్స్ వ్యాపారి, టిడిపి కార్యకర్త కొమెర శ్రీనివాసరావు అకాల మృతికి చింతిస్తూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొమెర అనంత రాములు, ఎస్సీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేరువాల పుల్లయ్య మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బోయ బుల్లి రెడ్డి, ఫ్రూట్స్ మార్కెట్ వ్యాపారస్తులు సంఘీభావం తెలియజేశారు.




## జనసేన కార్యకర్తలకి అండగా జనసేన పార్టీ సభ్యత్వం : గుండెబోయిన సాంబశివరావు

జనసముద్రం న్యూస్, మాచర్ల, డిసెంబర్ 19.జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు అయినటువంటి మాచర్ల మండలం జమ్మలమడక గ్రామానికి చెందిన కూరాకుల నాగేశ్వరరావు కొన్ని నెలల క్రితం ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడటం జరిగింది. వీరి వైద్య ఖర్చుల నిమిత్తం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పంపించిన చెక్కులను ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు చేతుల మీదుగా బాధితుడికి జనసేన పార్టీ కార్యాలయంలో అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ తప్పకుండా టిడిపి సభ్యత్వం నమోదు చేసుకోవాలి : కొమెర దుర్గారావు

జనసముద్రం న్యూస్, మాచర్ల, డిసెంబర్ 19.

ప్రతి ఒక్కరూ తప్పకుండా టిడిపి సభ్యత్వ నమోదు చేయించుకోవాలని మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమర దుర్గారావు కోరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరి కొన్ని రోజుల్లో సభ్యత్వ నమోదు గడువు ముగుస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు చేయించుకోవాలని, ఈ సభ్యత్వం ఉంటేనే భవిష్యత్తులో పార్టీ చేపట్టబోయే ప్రతి దానికి అర్హులు అవుతాం అన్నారు. టిడిపి కుటుంబ సభ్యులు అందరూ పార్టీ సభ్యత్వం తీసుకోవాలని కోరడం జరిగింది. సభ్యత్వం తీసుకోవలసిన వారు అర్థం కాకపోతే మీ వార్డుల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలను అడిగితే చెప్తారని అన్నారు. త్వరలో గడువు ముగుస్తుంది కాబట్టి ఇంత త్వరగా నమోదు చేసుకుంటే అంత మంచిది అని దుర్గారావు కోరారు. వంద రూపాయలు చెల్లించి పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవచ్చని అన్నారు.




## నేడు మంగళగిరి నియోజకవర్గం లో రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి వర్యులు, మంగళగిరి శాసనసభ్యులు


## నారా లోకేష్ గారి పర్యటన వివరములు

20.12.2024, శుక్రవారము కౌశీ నగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 19 ఉదయం 9:30 గంటలకు మంగళగిరి మండలం ఆత్మకూరు నిర్మల కాలేజీ ఆఫ్ ఫార్మసీ లో జరుగు సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొంటారు ఉదయం 10 గంటలకు మంగళగిరి పాత బస్ స్టాండ్ వద్ద విజయ్ డిజిటల్స్ షో రూమ్ ని ప్రారంభిస్తారు సాయంత్రం 6:30 గంటలకు మంగళగిరి బాప్టిస్ట్ పేట వద్ద క్రిస్మస్ స్టార్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొంటారు రాత్రి 7 గంటలకు మంగళగిరి ఏ పి ఎస్.పి 6 వ బెటాలియన్ క్యాంపు నందు జరుగు సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొంటారు



## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి:

జనసముద్రం న్యూస్, డిసెంబర్ 19,చిన్నమండెం:ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని చిన్నమాండం మోడల్ మండల టీం లీడ్ చందు రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్ డ్ న్యాచురల్ ఫామింగ్ రైతు సాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ వారి సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. మొదటగా అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రెడ్డెమ్మ మాట్లాడుతూ లింగ వివక్ష లేకుండా ఈ సమాజం అభివృద్ధి చెందాలని, నారి శక్తి సమాజానికి ప్రగతి అని తెలియచేశారు.ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి పండించిన ఆహార పదార్థాలను వాడుకుని సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెలుగు సిబ్బంది విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## ఎంపీ. అంబికా లక్ష్మీనారాయణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### -జనసేన పార్టీ సమన్వయభాద్యుడు వాసగిరి మణికంఠ

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 19 ( గుత్తి )

అంగరంగ వైభవంగా జరిగిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయబాద్యుడు వాసగిరి మణికంఠ మరియు రాయదుర్గం ఇన్చార్జ్ శ్రీ కరేగౌడ మంజునాథ్ గౌడ మరియు జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య జన్మదిన వేడుకల్లో జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాయదుర్గం రంజిత్, కసాపురం సుబ్బయ్య, అమర్, వంశీ, శ్రీ ధోని ముక్కల విజయ్, లారెన్స్, గిరిధర్ గుంతకల్ మరియు రాయదుర్గం నియోజకవర్గం జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## భూమి పూజ చేసిన పామిడి టిడిపి సీనియర్ నాయకులు

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 19 ( పామిడి ) గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సహకారం తో గురువారం రోజున పామిడి పట్టణం 17వ వార్డు నందు 7లక్షల నిధులతో డ్రైనేజీ కాలవలకు టీడీపీ నాయకులు భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో బొల్లు శ్రీనివాస రెడ్డి, గౌస్ పీరా, జింకల సంజీవ, బొమ్మ మోహన్, వడ్డే శివ, మహమ్మద్ రఫీ, కరూరు శివ శంకర్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.





## గుడిపాటి చెరువు మినీ గురుకులం

## పాఠశాలను విజిట్ చేసిన ఐటీడీఏ శ్రీశైలం ప్రాజెక్ట్ ఆఫీసర్

జనసముద్రం న్యూస్, డిసెంబర్ 19.ఐటిడిఎ శ్రీశైలం ప్రాజెక్టు ఆఫీసర్ (పిఓ) వెంకట శివ ప్రసాద్ పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని గుడిపాటి చెరువు మినీ గురుకులం పాఠశాలను గురువారం విజిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన స్కూల్ విద్యార్థినిలకు పలు సూచనలు చేశారు. అలాగే పాఠశాలకు సంబంధించిన పలు విషయాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు టీచర్స్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, పార్లమెంటు కమిటీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రావుల కొండలు, నందికొండ శ్రీను, యం.బయన్న , యం.అంజయ్య , యం. సుబ్బారావు , ఏ. కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# యమ్.పి. అంబికా లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకల్లో పామిడి జనసైనికులు

### -హాజరైన నక్కల రామాంజనేయులు, సూర్యనారాయణ,వడ్డే రాము





జనసముద్రం న్యూస్ డిసెంబర్ 19 ( పామిడి )అనంతపూర్ జిల్లా పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పుట్టినరోజు సందర్భంగా పామిడి పట్టణం నుంచి జనసేన పార్టీ సీనియర్ కార్యకర్తలు పెద్ద ఎత్తున వెళ్లి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొనడం జరిగినది ఎప్పుడు పూల బొకేలతో కాకుండా నిరుపేదలైనటువంటి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోటు పుస్తకాలు పెన్నులు తీసుకొని రావాలని జనసేన పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వర్ అయ్యగారి ఆదేశాల మేరకు పామిడి పట్టణం నుంచి బయలుదేరి అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పుట్టిన రోజులు కార్యక్రమం లో పాల్గొనడం జరిగినది. అక్కడికి వెళ్లి రక్తదాన శిబిర కేంద్రం లో కూడా పాల్గొని పెద్ద ఎత్తున కేకు కాటింగు కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది అదేవిధంగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మమ్మల్ని కలవడానికి వచ్చినవాళ్ల ఎప్పుడు పూల బొకేలు శాలువాలతో కాకుండా ఇలా నోట్బుక్లు పెన్నులు తీసుకొని రావాలని అదేవిధంగా నిరుపేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా. పుస్తకాలు తీసుకొని వచ్చిన ఎడల ఆ పుస్తకాలను నిరుపేద విద్యార్థులకు పంచడానికి వీలుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ సీనియర్ కార్యకర్తలు నక్కల రామాంజనేయులు, సూర్యనారాయణ, వడ్డే రాము, ,వీర ప్రతాప్, గొల్లపాలెం నాగేంద్ర, నక్కల నవీను రాజు, రవితేజ ,నరేష్, పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు పై నిరసన తెలిపిన దళిత నాయకులు



చిట్వేల్ డిసెంబర్ 19 జనసముద్రం ప్రతినిధి చిట్వేల్ మండలంలోని అంబేద్కర్ సర్కిల్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలిపారు బిజెపి నాయకుడు అయినా కేంద్ర హెూం మంత్రి అమీషా అంబేద్కర్ పై రాజ్యసభ సాక్షిగా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలపై వివిధ దళిత సంఘ నాయకులు అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలిపారు మా దళితుల అందరికీ మొట్టమొదటి దేవుడు అంబేద్కర్ ఒక్కడే తర్వాతే అన్ని దేవుళ్ళు కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ళ మనీ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రాయటంలో 60 దేశాల రాజ్యాంగాన్ని తీసుకొని వాటిల్లో ముఖ్యంశాలు గ్రహించి రాత్రులు పగలు నిద్ర లేకుండా రెండు సంవత్సరాల పైన రాజ్యాంగాన్ని రాసి ప్రపంచంలోని అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన మహానుభావుడు ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని రాజ్యసభలో రాష్ట్ర హెూం మంత్రి చులకనగా మాట్లాడడం దేశం లో ఉన్న వెనకబడిన కులాల వారి అందరి మనోభావాలను దెబ్బతీయటమే ఏ రాజకీయ పార్టీ అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అగౌరపరిచిన అవమానించిన ఎంతటి వారినైనా వదిలిపెట్టం మా దళితులు అంటే అంత చులకనా గుర్తించుకోండి అలాగే ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద నాగేశ్వర మాట్లాడుతూ ఈ దేశంలో పేద ధనిక చిన్నాపెద్ద ఆడ మగ తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన మహానుభావుడు అంబేద్కర్ గారు అలాంటి మహానుభావుడిని రాజ్యసభలో రాజ్యాంగ పదవులు ఉండి అవమానించడం సహించలేనిది వెంటనే కేంద్ర హెూం మంత్రి అమిత్ షా క్ష క్షమాపణ చెప్పాలి తను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి లేదా మున్ముందు మా సత్తా ఏమిటో మీకు చూపిస్తాము అని హెచ్చరించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాలే మారపురం సర్పంచ్ గారు నాకు పెంట ఈశ్వరయ్య వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాలమని బీసీ నాయకుడు వల్లెపు సుబ్బరాయుడు ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు మంద నాగేశ్వర దళిత సంఘ నాయకులు లింగం పద్మాకర్ వికలాంగుల సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు జోరోపల్లి ఆంధ్ర మాల మహానాడు నాయకులు వల్లెం నాగయ్య సమతా సైనిక దళ్ నాయకుడు రంప అంజయ్య మహిళ నాయకురాలు కొరముట్ల నాగమణి పి వెంకటేష్ ఆచారి సింగమాల నాగార్జున తదితరులు పాల్గొన్నారు




## వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ ను అబ్దుల్ అజీజ్ ని కలిసిన పామిడి టిడిపి నాయకులు

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 19 ( పామిడి )విజయవాడ లో ముస్లిమ్స్ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ను , వోక్స్ బోర్డ్ ఆఫీసు లో కలిసిన, రాష్ట్ర ముత్తులిల అధ్యక్షుడు షకీల్ షఫీ, నీ ఇరువురిని విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసిన అనంతపురం జిల్లా పామిడి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ దాదా, టిడిపి సీనియర్ నాయకుడు కొండాపురం మహమ్మద్ రఫీ, ఓబులాపురం షఫీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## జనవరి 1న పల్నాడు లోని పులిపాడు

## గ్రామానికి రానున్న సియం చంద్రబాబు నాయుడు



జనసముద్రం న్యూస్, గురజాల, డిసెంబర్ 19.2025 సంవత్సరం జనవరి ఒకటో తారీఖున ఇచ్చే పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా గురజాల మండలం లోని పులిపాడు గ్రామానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారు.ఈ నేపథ్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఇతర అధికారులు పులిపాడుకు వచ్చి, ముఖ్య మంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పర్య వేక్షిసు _న్నారుఫించన్‌పంపిణీకార్యక్రమంఅనంతరంముఖ్యమంత్రి దైద బిలం వెళ్లనున్నట్లు సమాచారం.



## ఎం.పీ. అంబికా లక్ష్మీనారాయణ పుట్టినరోజు

## వేడుకలలో పామిడి టీడీపీ నాయకుడు ముసిలి రెడ్డి

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 19 ( పామిడి )

అనంతపురం జిల్లా పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకల్లో పామిడి మండల ముసలి రెడ్డి ఈ పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అనంతరం అంబికా మాట్లాడుతూ నిరుపేదలైనటువంటి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోటు పుస్తకాలు పెన్నులు తీసుకొని రావాలని అనంతపురం ఎం,పీ,అంబికా లక్ష్మీనారాయణ చెప్పారు. పార్లమెంటు సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మమ్మల్ని కలవడానికి వచ్చినవాళ్లు ఎప్పుడు పూల బొకేలు శాలువాలతో కాకుండా ఇలా నోట్ బుక్స్ పెన్లు తీసుకురవడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు.



## భూదాన్ పోచంపల్లి గ్రంథాలయానికి

## లైబ్రేరియన్ ను నియమించేది ఇంకెన్నడు

### - లైబ్రేరియన్ లేక ఏండ్లు అవుచున్నది

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భూధాన్ పోచంపల్లి:-భూదానోద్యమానికి,పట్టు చీరల ఉత్పత్తికి ప్రపంచ ప్రఖ్యాతిగాంచి ,ప్రపంచ ఉత్తమ గ్రామంగా ఎంపికై,ఉత్తమ అవార్డు పొందిన యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి గ్రంథాలయానికి లైబ్రేరియన్ లేక సంవత్సరాలు గడుస్తున్నప్పటికీని, నేటికింకను లైబ్రేరియన్ నియమించకపోవడం విడ్డూరంగా ఉంది.ఈ గ్రంథాలయానికి లైబ్రేరియన్ ను నియమించేది ఇంకెన్నడు.ఈ గ్రంథాలయం గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని కానీ సంవత్సరాల తరబడిగా లైబ్రేరియన్ లేకుండానే ఈ గ్రంథాలయం కొనసాగుతోంది.నామ్ కే వాస్తే/పేరు కోసం/ఉందా అంటే ఉంది.పేరు పెద్ద- ఊరు దిబ్బ అన్న చందంగా ఉంది.ఇకనైనా ప్రభుత్వం ఈ ప్రపంచ ఉత్తమ గ్రామంగా ఎంపికై,అవార్డు పొందిన భూదాన్ పోచంపల్లి గ్రంథాలయానికి లైబ్రేరియన్ ను నియమించి,గ్రంథాలయాన్ని తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.




## చమర్తిని అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారు

## సభ్యత్వ నమోదులో మెరుగ్గా పనిచేసినందుకు అభినందనలు

## టిడిపి నేతల టెలికాన్ఫరెన్స్ లో చమర్తికి ప్రశంసలు

రాజంపేట పట్టణం/పార్లమెంట్ క్యాంపు - జనసముద్రం న్యూస్ డిసెంబర్,19

కార్యాలయం రాజంపేటలి రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు,జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అభినందించారు.గురువారం సాయంత్రం టిడిపి నేతలతో టెలి కాన్ఫ్రెన్స్ నిర్వహించిన ఆయన సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచినందుకు నిలిపి నందుకు ప్రత్యేకంగా చమర్తి జగన్ మోహన్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తు లో కూడా రాజంపేట పార్లమెంట్,అసెంబ్లీ నియోజకవర్గం టిడిపికి కంచుకోటగా మార్చాలని ఆయన తెలియజేశారు.ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చమర్తి జగన్ మోహన్ రాజు ధన్యవాదాలు తెలియజేశారు.



## సియం చంద్రబాబు నాయుడు ని కలిసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి, టీడీపీ నాయకులు

జనసముద్రం న్యూస్, మాచర్ల, డిసెంబర్ 19.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మరియు మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు మరియు నియోజకవర్గ టీడీపీ నాయకులు అమరావతి లోని ముఖ్యమంత్రి ఛాంబర్లో గురువారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.




## అరెస్టులతో మాల మహానాడు నాయకుల ఉద్యమాన్ని ఆపలేరు.

**- మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బైరం నరసయ్య**

దామరచర్ల మండలం.డిసెంబర్ 19.(జనసముద్రం న్యూస్):ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంగా మాల మహానాడు నాయకులను పోలీసు వారు ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది,అనంతరం మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి భైరం నరసయ్య మాట్లాడుతూ అరెస్టుల పర్వంతో మాల మహానాడు నాయకుల ఉద్యమాన్ని మరియు పోరాటాలను ఆపలేరని అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన తమను పోలీసు వారు అరెస్టు చేయడం సబబు కాదని ఇది ప్రభుత్వ నిరంకుశ పరిపాలనకు నిదర్శనమని అన్నారు,వర్గీకరణ వద్దు కలిసి ఉంటేనే ముద్దు కాదని వర్గీకరణ చేయాలని చూస్తే రాబోయే ఎన్నికలలో అధికార పార్టీకి మాలల సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు.వారి వెంట మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి విజయ్,బైరం బాల గురువయ్య,పల్లా సుదర్శన్,బైరం శ్యామ్ సుందర్,బైరం సైదులు ఉన్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరంధిస్తం

**వొడితల ప్రణవ్.**


**- రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**

**- రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.**

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి//డిసెంబర్ 19 హుజురాబాద్)



హుజురాబాద్ డివిజన్ పరిధిలోని చివరి ఆయకట్టు వరకు సాగు నీరు రైతులకు అందిస్తామని,కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభు త్వమని ,రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు ఎస్సారెస్పీ పరిధిలో ఉన్నటువంటి రైతులకు జనవరి ఒకటి నుంచి సాగునీరు విడుదల చేస్తామని దానికి సంబంధించిన ప్రణాళికలను అధికారులు రూపొందించారని,ఈ విషయమై ఇప్పటికే అధికారులతో మాట్లాడమని,రైతులకు సాగునీరు కొరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



## అంబేద్కర్ ను కించపరిచిన అమిత్ షా

**- 24 గంటలలో ఈ దేశ ప్రజలకి బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**- రోడ్డు ఎక్కిన దళిత సంఘాలు**

మెదక్ జిల్లా ప్రతినిధి, కొల్చారం, డిసెంబర్ 19 ( జన సముద్రం న్యూస్):-అమిత్ షా ఈ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పనియెడల ఆందోళన చేపడుతామని దళిత సంఘాల నాయకులు గురువారం రంగంపేట మెదక్ - సంగారెడ్డి ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅమిత్ షా గారిని మంత్రి పదవి నుంచి తొలగించాలి.అమిత్ షా గారి పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి.అమిత్ షా గారి పై దేశద్రోహం కేసు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎవరికి ఏ ఒక్క అస్తిత్వానికి మాత్రమే చెందిన వాడు కాదు. ఆ విషయం మీకు తెలిసినా కూడా మీ యొక్క వక్ర బుద్ధితో మీరు ఈరోజు పార్లమెంట్లో అంబేద్కర్ గారి మీద చేసిన వ్యాఖ్యలను బట్టి మీరు మనువాద భావజాలంతో ఉన్నారని మరోసారి రుజువు అయింది . అంబేద్కర్ అంటే అందరివాడుఅంబేద్కర్ అంటే సమూల సాంఘిక ప్రక్షాళన వాది. అంబేద్కర్ అంటే ప్రతిఘటన యోధుడు. అంబేద్కర్ అంటే యధాతథ వాదాన్ని కూలదోసినా ఆలోచనకర్త. ఈ దేశ సామాజిక పరిస్థితులకు ఇంతవరకు ఎవరు కల్పించని, ఊహించని ఒక ఆలోచన దృక్పథాన్ని సృష్టించిన మహోపాధ్యాయుడు అంబేద్కర్ %ట% భారతదేశ మౌలిక రాజకీయ నిర్మాణాన్ని చారిత్రక భౌతిక వాదంతో విశ్లేషించిన తత్వవేత్త అంబేద్కర్ అన్నీ కలిపి వెరసి సాంఘిక విప్లవకారుడు అంబేద్కర్ రాత మాత్రమే బతుకుదెరువుగా బతుకుతున్న బడుగు వర్గాల బాంధవుడు అంబేద్కర్ . అలాంటి అంబేద్కర్ గారిని మీరు ఈరోజు నిండు పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఈరోజుకి మీకు అంబేద్కర్ పై కోపాన్ని ,ద్వేషాన్ని చూపుతున్నారంటే మీరు ఎంతటి మనువాదులో ఈ దేశ ప్రజలు గమనిస్తున్నారు. ఇప్పటికే మీకు కేంద్ర ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన సీట్ల

## విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పగడ్బందీగా చర్యలు

**- కొల్చారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్, కాలేజ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

మెదక్ జిల్లా ప్రతినిధి , డిసెంబర్ 19 (జన సముద్రం న్యూస్ ):- విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని పరిధిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల మరియు కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ, విద్యార్థుల మెనూ, డైనింగ్ హాల్ డార్మెంటరీ, స్టోర్ రూమ్ సంబంధిత వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుతూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని విద్యార్థులు కలిగించి ఉత్తమ విద్యా బోధన అందించాలని, నూతన మెనూ సక్రమంగా అమలు చేయాలని, మెనూ తయారు చేసే విధానంలో నైపుణ్యత సంపాదించుకునేలా వంట మాస్టర్లకు అవగాహన అవసరమని చెప్పారు. వంట వండడం వడ్డించడం అనే విధానాలు మార్పులు కనపడాలన్నారు మెనూ అమలపరిచే విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పు అని హెచ్చరించారు విద్యార్థినిలుఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి లగోరి ఛాంపియన్స్ మహారాష్ట్ర నాసిక్ లో జరగనుంది

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 19 :11వ రాష్ట్ర స్థాయి లగోరి, పోటీలో రంగారెడ్డి జిల్లా ప్రథమ స్థానం మహిళలు రెండవ స్థాయిలో పురుషులు నిలిచారు, ఇందులో పాల్గొన్న విద్యార్థులు జరగబోయే జాతీయ స్థాయి క్రీడలు తేదీ:17,18,19, జనవరి నా మహారాష్ట్ర నాసిక్ లో జరగనుంది,క్రీడాకారులను ప్రోత్సాయిస్తూ తెలంగాణ స్టేట్ సెక్రెటరీ, పి నవీన్ కుమార్, రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ, కే సచిన్ కోచ్, ఎం.విశాల్ మరియు ఎం సునీత పీడీ,తదితరులు కె, అనిల్ సింగర్, అజయ్ పాల్గొన్నారు.



## ప్రపంచం గర్వించదగ్గ మేధావి డా.. బి ఆర్..అంబేద్కర్

**అమిత్ షా క్షమాపణలు చెప్పాలి**

**డా.. బి. ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా వాఖ్యలు వెనక్కితీసుకోవాలి**

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 19

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్పై కేంద్ర హెూంమంత్రి అమిత్షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్, అంబేద్కర్ అంటూ పదే పదే అనడం ఇప్పుడు ఓ ఫ్యాషన్గా మారింది...దీనికి బదులుగా దేవుడిని ఇన్నిసార్లు స్మరిస్తే.. స్వర్గానికి వెళ్లొచ్చని సాక్షాత్తు పార్లమెంట్ లో అమిత్ షా అనడం బాధాకరమన్నారు. దేశంలోనే ఉన్నతమైన పదవుల్లో ఉండి డా..అంబేద్కర్ ను అవమానించడం సరికాదన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ ను అవమానించే హక్కు నీకు లేదని, అంబేద్కర్ను అవమానించిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే ఈరోజు పార్లమెంట్లో ఉన్నతమైన పదవి అనుభవిస్తున్నావని తెలిపారు. ఆ మహానుభావులు పేట్టిన బిక్షాను మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా నిరసన

(బిమునగాల ప్రతినిధి జన సముద్రం న్యూస్)మునగాల :- రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాలతో అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం అన్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్మికులు మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్ర మానికి వెళ్తున్న కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఈరోజు మం డల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి మేమో రండం ఇస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల ధర్నాకు పర్మిషన్ ఇస్తున్నట్లే ఇచ్చి నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని గ్రామపంచాయతీ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటని, ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, కరోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, ప్రమాద బీమా పిఎఫ్ ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, గ్రామపంచాయతీ కార్మికులు వై పాపయ్య, వస్త్రం,రాములమ్మ, ముత్తయ్య, బిక్షం, సిఐటియు నాయకులు విజయ్ కుమార్, కిన్నెర వెంకన్న, ఎం వెంకన్న, పరశురాములు, రవి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ గర్వించదగ్గ మేధావి అంబేద్కర్

**అమిత్ షా క్షమాపణలు చెప్పాలి**

**అంబేద్కర్ పై అమిత్ షా వాఖ్యలు వెనక్కితీసుకోవాలి**

**ఎలిమేల ప్రశాంత్ , దళిత జర్నలిస్టుల మల్కాజిగిరి**



మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ 19:మల్కాజిగిరి నియోజవర్గం దళిత జర్నలిస్ట్ ఎలిమెల ప్రశాంత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్పై కేంద్ర హెూంమంత్రి అమిత్షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని దళిత జర్నలిస్టుల డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రశాంత్ మాట్లాడుతూ... అంబేద్కర్, అంబేద్కర్ అంటూ పదే పదే అనడం ఇప్పుడు ఓ ఫ్యాషన్గా మారింది...దీనికి బదులుగా దేవుడిని ఇన్నిసార్లు స్మరిస్తే.. స్వర్గానికి వెళ్లొచ్చని సాక్షాత్తు పార్లమెంట్ లో అమిత్ షా అనడం బాధాకరమన్నారు. దేశంలోనే ఉన్నతమైన పదవుల్లో ఉండి అంబేద్కర్ ను అవమానించడం సరికాదన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ ను అవమానించే హక్కు నీకు లేదని, అంబేద్కర్ను అవమానించిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ఈరోజు పార్లమెంట్లో ఉన్నతమైన పదవి అనుభవిస్తున్నావని తెలిపారు. ఆ మహానుభావులు పెట్టిన బిక్షాన్ని మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం సబాబు కాదన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను కించపరిచి మాట్లాడినందుకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశంలో దళితుల సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థుల విజ్ఞాన విహార యాత్రల కోసం ఆర్టీసీ వారి స్పెషల్ బస్సులు

**హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఠాగూర్**





(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి/ డిసెంబర్ 19 హుజురాబాద్) ప్రభుత్వ విద్యాసంస్థలు మరియు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలకు మరియు సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలకు అతి తక్కువ ఖర్చుతో టీజిస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయి అని హుజురాబాద్ డిపో మేనేజర్ తెలిపారు. సూపర్ లగ్జరీ ఎక్స్ ప్రెస్ మరియు పల్లె వెలుగు వంటి బస్సు లు కెపాసిటీ బట్టి వినియోగించుకోవచ్చు. ఇట్టి అవకాశాన్ని ప్రభుత్వ విద్యాసంస్థలు మరియు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వినియోగం చేసుకోవాలి. ఆర్టీసీ బస్ లో ప్రయాణం సురక్షితం అని హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. సంప్రదించా ల్సిన ఫోన్ నంబర్స్: డి ఎం..ఎస్ టి ఐ 9704833971, ఐలయ్య: 7382848235, చరణ్:9177324963



## పేదల ఆకలి తీర్చుటకు నిరంతర ప్రయత్నం చేస్తూనే ఉంటాము.

**మానవ సేవే మాధవ సేవ అన్నం పరబ్రహ్మ స్వరూపం**

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// డిసెంబర్ 19 కరీంనగర్) కరీంనగర్ మంచిర్యాల చౌరస్తా లో కరీంనగర్ లో ఉన్న హస్పిటల్ బాధితులకు,అభాగ్యులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త కుమార్ మాట్లాడుతూ ఫంక్షన్ ల్లో ఆహారం మిగిలిన పుట్టిన రోజు పెళ్లి రోజులు పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ ఇలానే అన్న దానం చేయాలి గాలిపెల్లి కుమార్ ఆకలి తో అలమటిస్తున్న వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటాడు. అన్నదానం కోటి గోవుల దాన ఫలితంతో సమానమైనది. ఏది లోపించినా బ్రతకగలం. కానీ ఆహారం లోపిస్తే బ్రతకలేం. దానాలన్నింటిలోకెల్లా అన్నదానం మిన్న అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని పెద్దలు చెప్తారు. మనిషి ఆశకు అంతులేదు. అదుపు అంతకన్నా ఉండదు ఎందుకంటే ఏది దానంగా ఇచ్చినా ఎంత ఇచ్చినా కూడా ఇంకా ఇంకా కావాలనిపిస్తుంది. కానీ అన్నదానంలో మాత్రం దానం తీసుకున్నవారు ఇంక చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారు. ఏ దానం ఇచ్చినా దానం తీసుకున్నవారిని మనం సంతృప్తిపరచలేకపోవచ్చు కాని అన్నదానం చేస్తే మాత్రం దానం తీసుకున్నవారిని పూర్తిగా సంతృప్తి పరచవచ్చును. అన్నదానాన్ని ఒక యజ్ఞంలా భావించి చేసేవారు కూడా ఉన్నారు. ఆకలి అని అన్నవారికి అన్నదానం చేయలేకయినా అన్నం పెట్టే ఇంటినైనా చూపించమని పెద్దలు చెప్తారు. అలాగే ఫంక్షన్స్ లో అన్నము మిగిలుతే కుమార్ కి సమాచారం ఇవ్వండి 9959506997.



## అంబేద్కర్ పై అమిత్ షా వాఖ్యలు వెనక్కితీసుకోవాలి

### అమిత్ షా క్షమాపణలు చెప్పాలి

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 19: ప్రతినిధి

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మన రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ని పార్లమెంట్లో కించపరిచే విధంగా అమిత్ షా మాట్లాడడం జరిగింది. నేరెడ్మెట్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి అమిత్ షా డిస్టీ బొమ్మ దగ్నం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, ఎస్ ఆర్ ప్రసాద్, చంద్రశేఖర్, సానాది శంకర్, మోతే సాయికుమార్,సత్యనారాయణ, చెన్నారెడ్డి యాది,కుమార్, ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి,కన్నె మల్ల నాగరాజు,డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్,వినోద్ యాదవ్,వెంకటేశ్వర్ రావు,కుమార్,ఇందిరా ప్రియదర్శిని, శారదా, ప్రభా,తదితరులు పాల్గొన్నారు.



## అమిత్ షా దిష్టిబొమ్మ దగనం

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 19:నిన్న జరిగిన పార్లమెంట్ సమావేశంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొగడడం ఫ్యాషన్ అయిపోయింద ని అంబేద్కర్ పేరు బదులు హిందూ దేవుళ్లను స్మరిస్తే స్వర్గానికి పోతారని రాజ్యసభలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ హేళన చేస్తూ అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తీరును వ్యతిరేకిస్తూ ఈరోజు మల్కాజిగిరి లోని ఆనంద్ బాగ చౌరస్తాలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ అమిత్ షా దిష్టిబొమ్మ ను దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని తీసివేయాలని కులాల మధ్య రిజర్వేషన్ చిచ్చు పెట్టాలని ఈ మనువాద బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని దళిత సంఘాల నాయకులు పేర్కొనడం జరిగింది ఈ కార్యక్రమంలో రావుల అంజయ్య. గంగాధరి కృష్ణ. పి.ఎస్ శ్రీనివాస్. ఈ గణేష్. ఉపేందర్. నీలం సతీష్. లక్ష్మీ ఆనంద్. కవిత. బైరు అనిల్. జంగిలి శివకుమార్, ఎలిమెలి ప్రశాంత్, జి నరేష్ ఎం సురేష్. చరణ్ గిరి. గోపీనాథ్.మేకల నర్సింగ్ రావు. మల్లేష్. నర్సింగ్ రావు. బాల్రాజ్. భరత్ కుమార్. వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెట్టాలి

### - మెదక్ అదనపు కలెక్టర్ మంచు నాగేష్

మెదక్ జిల్లా ప్రతినిధి కొల్చారం, డిసెంబర్ 19 (జన సముద్రం న్యూస్ ):–



నూతన మెనూ ప్రకారంవిద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. గురువారం కొల్చారం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను అదనపు కలెక్టర్ నగేష్ స్థానిక తహసీల్దార్ గఫర్ మియాతో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో కిచెన్ గదిని, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ లో అదనపు కలెక్టర్ పరిశీలించారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెనూ ను కచ్చితంగా అమలు చేయాలని, భోజనం తయారు కోసం నాణ్యమైన వస్తువులను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కళాశాల ప్రిన్సిపల్, కేర్ టేకర్ లు భోజనం వండే సమయాలలో, విద్యార్థులు భోజనం చేసే సమయాలలో కిచెన్ షెడ్, డైనింగ్ హాలల్లో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగామధ్యాహ్న భోజనం కోసం తయారు చేసిన వంట పదార్థాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. వంట వండే సిబ్బంది చూసి శుభ్రతతో ఉండాలని సూచించారు. డైనింగ్ హాల్ కిచెన్ షెడ్ లో అపరిశుభ్ర వాతావరణంపై అదనపు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశుభ్రత పాటించాలని ప్రిన్సిపాల్ కు ఆదేశించారు.లేకుంటే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యవతి, డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్, ఆర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

### - అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి : జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్

మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధిలిడిసెంబర్ 19పార్లమెంటులో చర్చల సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవహేళన చేస్తూ, అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మేయర్ శాంతి కోటేశ్వర్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ లతో కలిసి దహనం చేయడం జరిగింది....ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ప్రసాదించిన అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది....ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్, గొడుగు వేణు, శారద మనోహర్ రెడ్డి, కుతాడి సాయికుమార్, బల్లి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, నాయకులు

## రాజ్యసభలో హెూం మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పైన చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### -ప్రజా సంఘాలు

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ భువనగిరి:–అహంకారపూరితమైన,తిరస్కార స్వరంతో అమిత్ షా భారతదేశ లౌకిక మరియు ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పైన రాజ్యసభలో అవమానకరమైన,అహంకారపూరిత వాక్యాలు చేయడాన్ని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,డివైఎఫ్ఐ,కల్లుగీత కార్మిక సంఘాల జిల్లా కమిటీలు తీవ్రంగా ఖండిస్తున్నాయని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను అగౌరవపరిచి, అపహాస్యం చేయడానికి ప్రయత్నించిన హెూం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని,భారత జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి.గురువారం స్థానిక బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజా సంఘాల జిల్లా కార్యదర్శులు కొండమడుగు నర్సింహ్మ,అన్నంపట్ల కృష్ణ,గడ్డం వెంకటేష్, బొలగాని జయరాములు మాట్లాడుతూ అమిత్ షా వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వర్గాలకు జరిగిన అవమానమని అన్నారు.భారత రాజ్యాంగంపై బిజెపి చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారని అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించాయని తెలియజేశారు.భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు మతోన్మాద బిజెపి,ఆర్ఎస్ఎస్ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయ ఆవేదన వెలిబుచ్చారు.షా మరియు బిజెపి పార్టీ వారి ఆలోచనలో కులతత్వం,మతతత్వం ఉండడం వల్ల రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదనే విషయం మరోసారి రుజువు అయిందని తెలిపారు.ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ ఎస్ ఎస్ ,బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం భారతదేశంలో సామాజిక న్యాయం,సమానత్వం కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు మరియు ఆదర్శాల పట్ల వారిలో లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని ఈ మతోన్మాదులను మనువాదులను ఈ దేశము నుండి గద్దె దింపే వరకు పోరాడదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ,ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు,కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లాపురం వెంకటేష్,డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి. సలీం,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు న్యాయవాది బొడ్డు కిషన్,కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కమిటి సభ్యులు వడ్డేపల్లి యాదగిరి,నాయకులు పాలడుగు రవి,నల్లగారి నర్సింహ,మావురం కృష్ణ పాల్గొన్నారు.

## శ్రీ పచ్చల కట్టా సోమేశ్వరాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా కొల్లూరి రాజు నియామకం



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ట్రస్ట్ బోర్డు చైర్మన్ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్భువనగిరి పట్టణంలోని అతి పురాతన స్వయంభు శ్రీ పచ్చల కట్ట చండీ సోమేశ్వరాలయం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా భువనగిరి పట్టణం ఇందిరా నగర్ కు చెందిన కొల్లూరి రాజును మరియు సభ్యులుగా పట్టణానికి చెందిన నరాల జంగయ్య యాదవ్ ,సోమ రవీందర్ రెడ్డి , బచ్చు రాజేంద్రప్రసాద్, కాల్య స్వాతి ఆలయ ప్రధాన అర్చకులు కప్పగంతుల నాగరాజు శర్మ గారిని ఎక్స్ అఫీషియో సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. భువనగిరి డివిజన్ దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ గారు వీరితో ప్రమాణస్వీకారం చేయించి బాధ్యతలు అప్పగిస్తారని సంవత్సరం పాటు వీరు బాధ్యతల్లో ఉంటారని ఉత్తర్వులలో పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా నియామకం కాబడ్డ కమిటీ చైర్మన్ మరియు సభ్యులను ఈరోజు భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు శాసనసభ వద్ద అభినందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఆలయ అభివృద్ధికి ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానని అందరి సహాయ సహకారాలు మన్ననలను పొంది ఆలయ అభివృద్ధికి అంకితభావంతో భక్తి భావంతో కృషి చేయాలని నూతన చైర్మన్ మరియు సభ్యులను కోరడం జరిగింది ఈ సందర్భంగా నూతనంగా నియామకం కాబడ్డ కమిటీ చైర్మన్ సభ్యులు మాట్లాడుతూ మా నియామకానికి సిఫారసు చేసి సహకరించిన స్థానిక శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారికి స్థానిక నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్ గారికి, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, తంగేళ్లపల్లి రవికుమార్, కూర వెంకటేష్ ,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తీ గార్లకి కృతజ్ఞతలు తెలిపి ఆలయ అభివృద్ధికి తమ శక్తికి మించి కృషి చేస్తామని పేర్కొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అమిత్ షా చిత్రపటం దగ్ధం.అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి :ప్రమోద్ కుమార్

### అంబేద్కర్ గారి పై అవమానకర వ్యాఖ్యలు చేస్తే చెప్పు దెబ్బలు తప్పవు.

### అంబేద్కర్ నిజంగా దేవుని కంటే ఎక్కువ :బర్రె జహంగీర్



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ పదేపదే అంబేద్కర్ ప్రస్తావించడం ఎందుకు అని ఇంకా వ్యంగ్యంగా అంబేద్కర్ అవమానించే విధంగా మాట్లాడిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని అంబేద్కర్ గారిని అవమానిస్తే చెప్పు దెబ్బలు తప్పవని అమిత్ షాను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ లు అన్నారు. ఈరోజు అంబేద్కర్ గారి పై అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి అంబేద్కర్ చిత్రపటాలను ప్రదర్శించి నిరసన చేపట్టి అమిత్ షా చిత్రపటాన్ని దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బిజెపి మతోన్మాద శక్తులు మొదటి నుండి భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన బహుజన మైనార్టీ వర్గాల దేవుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానించడం పరిపాటిగా పెట్టుకున్నారని దేశభక్తుల ముసుగులో ఉన్న దేశద్రోహులు దేశాన్ని పరిపాలిస్తున్నారని దేశాన్ని కులాలు, మతాలుగా ప్రాంతాలుగా విభజించి పాలిస్తున్నారని విచ్ఛిన్నకర శక్తుల చేతిలో దేశం నలిగిపోతుందని ప్రపంచ దేశాల ముందు భారతదేశ పరువు తీస్తున్నారని ఏకంగా కేంద్ర హెూంశాఖ పదవిలో ఉన్న అమిత్ షా నేరుగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాల్సింది పోయి వారిని అవమానించే విధంగా మాట్లాడడం నిజంగా సిగ్గుచేటని ఇంతకన్నా దుర్మార్గం మరొకటి లేదని వెంటనే నరేంద్ర మోడీ గారు అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని అమిత్ షా వెంటనే ముక్కు నేలకు రాసి జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో చెప్పు దెబ్బలు తప్పవని హెచ్చరించారులి లిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు చుక్క స్వామి, మండల అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు, జిల్లా కార్యదర్శి బొల్లెపల్లి అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎం.డి. మజర్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, కౌన్సిలర్ ఈరపాక నరసింహ, పడిగెల రేణుక ప్రదీప్, నాయకులు గ్యాస్ చిన్న, కాకునూరి మహేందర్, బట్టు సందీప్ ,ఎండి అబేద్ అలీ , ఎండి అక్తర్ ,ఎజాజ్ కెకెఆర్ యువసేన అధ్యక్షులు వస్తుపుల సాయి,ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ నాయక్, బెండ ఆంజనేయులు, ఎండి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో అఖిల పక్షం మరియు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// డిసెంబర్ 19 హుజురాబాద్) పార్లమెంటు లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవహేళన చేస్తూ అవమాన పరుస్తూ భారత రాజ్యాంగాన్ని అవమాన పరిచినాడు ఇట్టి వాక్యాలను ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది..ఈ సందర్భంగా ప్రజా సంఘాలు నాయకులు మాట్లాడుతూ కేంద్ర హెూం మంత్రి ని బర్తరఫ్ చేయాలని మరియు బిజెపి నుంచి బేషరతుగా తొలగించాలని అతని పై యస్సి యస్టి కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది..ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యస్సి సెల్ పట్టణ అధ్యక్షులు ఏర్ర రవీందర్, సొల్లు బాబు, లంకదాసరి లావణ్య, కొలిపాక శంకర్ ,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు, ఏర్ర రమేష్ , కడారి తిరుమల, సొల్లు సునిత ,మరియు ప్రజాసంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్ ,మోరె సతీష్, ఇల్లందుల సమ్మయ్య, సంధ్యల వెంకటేశ్వర్లు ,దాట్ల ప్రభాకర్, తిప్పారపు భువనచందర్ ,రేణికుంట్ల సందీప్, చిట్యాల రేవంత్, యండి అఫ్సర్ ,యండి సాదిక్ ,బోరగాల రాజయ్య ,వేల్పుల రత్నం ,లంకదాసరి ప్రవీణ్ ,బీమోజు సదానందం, తదితరులు పాల్గొన్నారు



## మాదిగ లెదర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### - వర్కింగ్ ప్రెసిడెంట్ జంగారెడ్డికి వినతి పత్రం

### - దళితఇండస్ట్రియల్అసోసియేషన్ చైర్మన్.పులిగిల్ల బాలయ్య

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:ఃగాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గారికి దళిత్ ఇండస్ట్రీయల్ అసోసియేషన్ తరపున లెదర్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కార్పొరేషన్ ను మాదిగ లెదర్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కార్పొరేషన్ గా మార్పు చేయాలని సీఎం గారికి జగ్గారెడ్డి తరఫున వినతిపత్రం అందజేయడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించి జగ్గారెడ్డి సీఎం గారితో మాట్లాడి మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా తన వంతు కృషి చేస్తానని దళిత ఇండస్ట్రీ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య గారిని అభినందించడం జరిగింది వారం రోజుల్లో సీఎం గారితో చర్చించడానికి మీ అందరూ కలిసి రావాలని కోరారు జగ్గారెడ్డి మరియు వారి సతీమణి నిర్మల జగ్గారెడ్డి ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్పర్సన్ గా ఉన్నారు. ఈరోజు డిఐఏ చేసే పనులను జగ్గారెడ్డి అభినందనలు తెలియజేశారు.

# గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి -సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్:–



గ్రామ పంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలని,పెరిగన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని,ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు.రాష్ట్రప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని లేని యెడల నిరవధిక సమ్మె చేస్తామని సిఐటియు మండల కన్వీనరు గాడి శ్రీనివాసు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
అక్రమ అరెస్టులను నిరసిస్తూరాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం రోజున,గ్రామ పంచాయితీ యూనియన్ నాయకులతో కలిసి పోచంపల్లి చౌరస్తాలో దిష్టిబొమ్మ దగ్ధం చేసి,నిరసన తెలియజేసి మండల ప్రజా పరిషత్ అధికారి (ఎంపీడీవో) శ్రీనివాసు రెడ్డికి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా, గాడిశ్రీనివాసు మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి అంటూవ్యాధులు అనారోగ్యాలు రాకుండా నిత్యం గ్రామంలోపారిశుధ్యకార్మికులుగా,మంచినీటి సరఫరా, డ్రైవర్స్ గా వివిధ కేటగిలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదని అన్నారు.కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.జి ఓ నంబర్ 51నీ మల్టీ పర్పస్ విధానాన్నివెంటనే సవరించాలని డిమాండ్ చేశారు.గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత సంవత్సరం 34 రోజులు సమ్మె చేసిన సందర్భంలో నేటి ముఖ్య మంత్రి అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని కానీ సంవత్సరం పూర్తి కావస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే డిసెంబర్ 27 నుండి గ్రామ పంచాయితీ కార్మికులు సమ్మె చేపడతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ,గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి మంద యాదగిరి,అధ్యక్షులు పాశం బాలయ్య, నాయకులు సిల్వర్ రమేష్,కొమ్ము మల్లేష్,తిక్క యాదగిరి, పొట్ట నరసమ్మ,ఊట్ల లింగమ్మ,పొట్ట ఈశ్వరమ్మ, పొట్ట దేవమ్మ,పొట్ట సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఆర్ సి స్టేట్ ఈసీ సభ్యులుగా రావుల రాజేశం





**- హుజురాబాద్ మండల అధ్యక్షులుగా రాచర్ల వేణు**
**- నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి డిసెంబర్ 19// హుజురాబాద్)
జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర కమిటీ సభ్యులుగా జోర్దార్ దినపత్రిక ఎడిటర్ రావుల రాజేశం, హుజురాబాద్ మండల అధ్యక్షులుగా రాచర్ల వేణును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఉత్తర్వులు జారీ చేశారు. హుజురాబాద్ పట్టణంలో జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు సామాజిక అంశాలపై చర్చించి అనంతరం ఈ నియామకాలను అందించారు. అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం బాధ్యతగల భారత పౌరులుగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. ప్రతి పౌరుడు తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలని, హక్కులకు భంగం కలిగినా, ఉల్లంఘన జరిగినా భారత రాజ్యాంగ చట్టాల ప్రకారం ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాయవాది సుంకనపల్లి రాము, హనుమకొండ జిల్లా అధ్యక్షులువిసంపల్లినగేష్,కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షురాలు పులుగు లతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ క్యాంటీన్ ప్రారంభం







జనసముద్రం న్యూస్ జైపూర్,డిసెంబర్ 19
జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ క్యాంటీన్ ను గురువారం రోజున సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి ఎన్వి రాజశేఖర్ రావు ప్రారంభించారు ఈడి ఎన్వి రాజశేఖర్ రావు మాట్లాడుతూ పవర్ ప్లాంట్ క్యాంటీన్లో గతంలో నాణ్యత లేని అపరిశుభ్రత మైన పదార్థాలు కార్మికులకు అందిస్తున్నారని కార్మికులు ధర్నా చేయడంతో దానిని మూసివేయడం జరిగిందని కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా పవర్ మేక్ కంపెనీ లైసెన్స్ సర్టిఫైడ్ ఉన్న ఫుడ్ కాంట్రాక్టర్లను ఆహ్వానించడంతో మాధవి గ్రాండ్ వారు ప్లాంట్ లోని క్యాంటీన్ నడపడానికి ముందుకు వచ్చారని వారు కార్మికులకు రుచికరమైన ఆహార పదార్థాలు అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిఎం (పి సి ఎస్) కే శ్రీనివాసులు చీఫ్ ఆఫ్ ఓ అండ్ ఎం జెన్ సింగ్ ఏఐ టి యు సి ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ సి ఎం ఓ ఏ ఐ సముద్రాల శ్రీనివాస్ పవర్ మేక్ ఉన్నతాధికారులు అఖిల్ కపూర్ ఏజీఎం (ఫైనాన్స్) టి సుధాకర్ ఏజీఎం (ఈ అండ్ ఎం) మదన్ మోహన్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి





జనసముద్రం న్యూస్ జైపూర్,డిసెంబర్ 19
ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు ఎంపిక కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొబైల్ యాప్ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు జైపూర్ మండలంలోని వెంకట్రావు పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను గురువారం రోజున ఆయన తనిఖీ చేశారు వివరాల నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు సర్వే క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులను అడిగి తెలుసుకున్నారు రోజువారి లక్ష్యాలను సాధిస్తూ గడువులోగా పూర్తి చేయాలన్నారు ఆయన వెంట జైపూర్ మండల అభివృద్ధి అధికారి గుర్రం సత్యనారాయణ ఇతర



అధికారులు ఉన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణను బాధ్యత తీసుకుందాం

జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ 19
రోడ్డు ప్రమాదాల నివారణను బాధ్యత తీసుకుందామని జన్నారం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ దేవన్న అన్నారు. గురువారం ఉదయం జన్నారం పట్టణంలోని ధర్మారం చౌరస్తాలో ప్రజలకు, ఆటో డ్రైవర్లకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా దేవన్న మాట్లాడుతూపై సైబర్ నేరాలతో ఆర్థిక నష్టం జరిగే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ఉన్నారు.

# జన్నారం పట్టణంలోని మాల మహానాడు నాయకుల అరెస్టు



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ 19
మధిర జిల్లా జన్నారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాల మహానాడు నాయకులను స్థానిక పోలీస్ లు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎస్సీ వర్గీకరణ నిలిపివేయాలని కోరుతూ మాల మహానాడు చలో అసెంబ్లీకి పిలుపునిచ్చింది. దీంతో వారిని పోలీసులు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. ఎస్సీ వర్గీకరణతో దళితులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని దాన్ని నిలిపివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

## మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో బియ్యం వితరణ



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి //డిసెంబర్ 19 హుజురాబాద్)
ఇటీవల మృతి చెందిన బండ జంపయ్య కుటుంబాన్ని మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో జంపయ్య కుటుంబాన్ని పరామర్శించారు వారు మాట్లాడుతూజంపయ్యకుటుంబానికిమనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటూ, మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో ఒక క్వింటాలు బియ్యం వారి కుటుంబానికి సహాయం చేయడం జరిగినది, ఇట్టి కార్యక్రమంలో ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు

## సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన కురవి మండల ప్రధాన కార్యదర్శి అవిరే మోహన్ రావు,




జనసముద్రంన్యూస్ (డోర్నకల్ డివిజన్) ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డా : జాటోత్ రామచంద్ర నాయక్ గారి ఆదేశాల మేరకు సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన కురవి మండల ప్రధాన కార్యదర్శి అవిరే మోహన్ రావు, కురవి గ్రామానికి చెందిన రాగం రామచంద్రుకి 60,000 / చెక్కులు పంపిణీ చేశారు
కార్యక్రమంలో కురవి మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గారు, ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్ గారు,కురవి మండల యూత్ ఉపాధ్యక్షులు కొర్ని అనిల్ గారు,మండల సీనియర్ నాయకులు గుగులోతు బాలాజీ నాయక్,గంగారపు శీను,మల్సూర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిని కలిసిన ఎండీ.షానూర్ బాబా



యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.19, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి:
–తెలంగాణా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్రాష్ట్రఉపాధ్యక్షులుమొహమ్మద్. జమాల్ షరీఫ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.

## సీసీ కెమెరాలును పరిశీలించిన మెదక్ ఎస్పీ



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం డిసెంబర్ 19 మెదక్ జిల్లా
చిన్న శంకరంపేట మండల కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటును జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. చిన్న శంకరంపేట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి అనంతరం ఆయన మండల కేంద్రంలో సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించి చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ కు పలు సూచనలు ఇచ్చారు. నూతన కెమెరాలు ఏర్పడేలా ప్రోత్సహించిన ఎస్సై నారాయణ గౌడ్ ను అభినందించారు రామయంపేట్ సిఐ వెంకట్ రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే



జనసముద్రం న్యూస్ భీమారం:
భీమారంగ్రామపంచాయతీలోజరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను హౌసింగ్ డిఇ మునీందర్ ఏ ఈ లాయకత్ ఖాన్ పరిశీలించారు హౌసింగ్ డిఈ మునీందర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని సర్వే సిబ్బందికి ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకోవడం జరిగిందని సర్వేను పూర్తిస్థాయిలో గడువులోగా పూర్తి చేయాలని అన్నారు వారి వెంట మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి భీమారం గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి ఉన్నారు

# కత్తిస్వామి ప్రణయ్ నివాసం వద్ద ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామ మాజీ వార్డు సభ్యులు కడారి కవిత మహేష్ ల (కుమారుడు ప్రణయ్ కత్తి స్వామి) నివాసం పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం గౌరీభట్ల ప్రమోద్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఆలేటి నర్సింగ్ రావు,కడారి వెంకటేష్,పొగాకు శ్రీనివాస్ వంగూరి ప్రవీణ్ కుమార్,కొలిచెలిమ మహేష్,కొలిచెలిమ సందీప్,(భజన మండలి)గురుస్వామిశ్రీకాంత్,స్వాములువంగూరుశంకర్,చాకలి ప్రభురాం,పవన్,దేగల బాబు,నామాల నిఖిల్,కొలిచెలిమ సాయి,వినయ్,భార్గవ్ గౌడ్,బాల,దివేష్,సాయి, నాయకులుతంతరపల్లిభాస్కర్ గౌడ్,కడారి సంజీవ,దయానంద్,సురేష్, అశోక్, సత్యనారాయణ,మూల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మీ అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి హరిత మిత్ర అవార్డు గ్రహీత.దైద వెంకన్న



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 19
మహబూబాబాద్ పట్టణ పరిధిలో మంకి బాత్ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోడి అమ్మ పేరు తో ఒక మొక్క నాటాలని పిలుపు మేరకు ఏప్రిల్ ఒకటి నుంచి ప్రజా హృదయం స్వచ్చంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో అమ్మ పేరుతో ఒక లక్ష మొక్కలు నాటాలని సంకల్పంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇందిరా నగర్ కు చెందిన వెన్నామల్ల సందీప్ కు మొక్కలు పంపిణి చేశారు.వారు వారి అమ్మ పేరుతో మా ఇంటి లో మొక్కలు నాటుతామని అన్నారు.ఈ రోజు వరకు అమ్మ పేరు తో 1000 మొక్కలు పూర్తి అయినాయని తెలిపారు.
ఈ సందర్భంగా మొక్కల సంరక్షకులు దైద వెంకన్న మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మీ అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. మీకు మొక్కలు కావాలి అంటే మా ఇంటి వద్ద మీకు ఇచ్చేందుకు మొక్కలు ఉన్నాయని తెలిపారు.మీరు కూడా సమాజ సేవలో పాల్గొని తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చని వనాలతో ఉన్న గ్రీన్ రాష్ట్రంగా చూడవచ్చని తెలిపారు.అలాగే శాస్త్రవేత్తలు జరిపిన కొన్ని అధ్యయనాల్లో స్వచ్ఛమైన వాతావరణ ఉంటే నేరాలు తగ్గుతాయని. పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా జన్మిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో గుండా శ్రీను పాల్గొన్నారు.

## బాలికల గురుకుల కళాశాలకు రెండు గ్లీజర్లు వితరణ స్పందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాలకు రెండు గీజర్లను మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ వితరణగా అందజేశారు.
ఈ మేరకు పేరెంట్స్ కమిటీ సభ్యులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంను కలిసి తమ పిల్లలు చలిలో స్నానాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని చలి విపరీతంగా ఉందని తెలుపగా ఆయన మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్ ను విద్యార్థులకు గీజర్ అందజేయాలని ఆదేశించారు వెంటనే ఆయన స్పందించి గురుకుల బాలికల విద్యార్థుల కోసం 50లీటర్ల కెపాసిటీ గల రెండు గ్లిజర్లను గురుకులానికి అందజేశారు. గురువారం కళాశాల ప్రిన్సిపల్ స్వాతికి రెండు గీజర్లను అందజేశారు. ఈ సందర్భంగా గురుకుల కళాశాల సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు విద్యార్థులకు భవిష్యత్తులో కూడా సహకారం అందిస్తానని తెలిపారు
ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కొట్టే అశోక్, పెరుమండ్ల గంగయ్య గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# “వెల్ బేబీ షో”



జనసముద్రం న్యూస్ జైపూర్: జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లోని డిస్పెన్సరీలో “వెల్ బేబీ షో”గురువారం రోజున నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి ఎన్విరాజశేఖర రావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని పిల్లలు ఆరోగ్యంగా ఉంటే దేశ భవిత ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు “వెల్ బేబీ షో”లో పాల్గొన్న పిల్లలకి బేబీ కింగ్ బేబీ క్వీన్స్ ప్రిన్స్ 1 ప్రిన్స్2 ప్రిన్సెస్ 1 ప్రిన్సెస్ 2 కేటగిరిలలో పోటీలు నిర్వహించారు అలాగే పిల్లల ఎత్తు బరువు వ్యాక్సినేషన్ రిపోర్ట్స్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ టాయ్స్ లాంటి పరీక్షలు నిర్వహించారు ఈ పోటీలలో గెలుపొందిన పిల్లలకు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బహుమతులు అందజేయనున్నట్టు ఈడి ఎన్వి రాజశేఖర్ రావు తెలిపారు ఈ కార్యక్రమంలో జీఎం (పిసిఎస్) కే శ్రీనివాసులు చీఫ్ ఆఫ్ ఓ అండ్ ఎం జెన్ సింగ్ ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ సత్యనారాయణ సి ఎం ఓ ఏ ఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ డాక్టర్లు రవీందర్ లోకనాథ్ రెడ్డి పాల్గొన్నారు

## సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలలో విద్యార్థులకు విద్యాబోధన జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి:ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్..

దామరచర్ల మండలం.డిసెంబర్ 19.
(జనసముద్రం న్యూస్):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర ఉద్యోగుల సమ్మెతో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలలో విద్యార్థులకు విద్యాబోధన లేకుండా ఎంతో ఇబ్బంది పడుతున్నారని సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలలో విద్యార్థులకు విద్యాబోధన జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు,భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండలంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ముందు పుస్తకాలు పట్టుకొని చదువుతూ నిరసన తెలియజేశారు,
అనంతరం మాట్లాడుతూ
ఎంఈఓ,డీఈఓ ఆఫీసులలో విద్యా వ్యవస్థకు సంబంధించిన పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి రాగానే సమగ్ర ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చి




నేడు అధికారంలోకి వచ్చేసరికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని మర్చిపోయారని అన్నారు,సమగ్ర ఉద్యోగుల సమాన పనికి సమాన వేతనం మరియు ఉద్యోగ భద్రత రెగ్యులరేషన్ కోసమే వారు పోరాటం చేస్తున్నారే తప్ప కాంగ్రెస్ క్యాబినెట్ లో మంత్రి పదవి కావాలనో ఉద్యోగులు సమ్మె చేయడం లేదని తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు,అలాగే కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలలో పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులపై కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు చల్లుతున్నట్లుగా ఉందని రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర ఉద్యోగుల సమ్మెతో గత పది రోజులుగా కస్తూర్బా గాంధీబాలికలపాఠశాలలలోవిద్యార్థులకువిద్యాబోధన జరగకుండా ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తుతం ఇంటర్మీడియట్ పరీక్షలు మరియు పదవ తరగతి పరీక్షలు దగ్గరలో ఉన్న సందర్భంలో డిసెంబర్ నెలలో అన్ని సబ్జెక్టులు పూర్తికావాల్సి ఉండగా ఉద్యోగుల సమ్మెతో విద్యార్థులు చదువులు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రభుత్వ విద్యా సంస్థలలో 100 శాతం ఫలితాలు సాధించాలంటే ప్రభుత్వం ఉద్యోగులతో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సమ్మెపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే విద్యార్థుల పక్షాన బలమైన పోరాటాలునిర్వహిస్తామనిఅన్నారు.
ఇట్టి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు మూడవత్ జగన్ నాయక్,కుర్ర సైదా,మండల కార్యదర్శి ధీరావత్ వీరన్న నాయక్, అజయ్,విష్ణు,రాహుల్,నాగరాజు,శ్రీధర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన రాచకొండ పోలీసు కుటుంబాలకు భద్రత చెక్కుల పంపిణీ ద్వారా ఆర్థిక సహాయం అందచేసిన రాచకొండ సిపి సుధీర్ బాబు.

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 19:
రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని యాదాద్రి భువనగిరి ఆర్మ్డ్ పోలీసు హెడ్ క్వార్టర్ నందు పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, రోడ్ ప్రమాదములో చనిపోయిన రామన్నపేట్ హెడ్ కానిస్టేబుల్ జ్ఞానశ్యాంసుందర్ రావు కుటుంబ సభ్యులకు ఈరోజు రాచకొండ సిపి నేరేడ్ మెట్ లోని కార్యాలయం నందు భద్రత చెక్కులు అందజేయడం జరిగింది. అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు భార్య సునీతకు భద్రత నుండి 7,94,120/- లక్షల చెక్, హెడ్ కానిస్టేబుల్ జ్ఞాన శ్యాంసుందర్ రావు భార్య జ్యోతికి భద్రత నుండి 15,94,960/- లక్షల రూపాయల చెక్ లను ఇవ్వడం జరిగింది. సిపి వారి యోగక్షేమములు తెలుసుకొని వారికి రావాల్సిన పెన్షన్ తొందరగా వచ్చే విదంగా తగు చర్యలు తీసుకోవాలని మినిస్టీరియల్ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం



జరిగింది. ఎన్నో ఏళ్ళు నిబద్ధతతో పోలీసు శాఖలో పని చేసిన అధికారులు మరియు సిబ్బందికి ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో అన్ని విధాలుగా అండగా ఉంటామని సీపీ హామీ ఇచ్చారు.
**వివరాలు:** రామన్నపేట్ పోలీసు స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేసిన జ్ఞానశ్యాంసుందర్ రావు రోడ్ యాక్సిడెంట్ లో తేదీ 19-06-2024 రోజున మరణించారు. అదే విదంగా యాదాద్రి భువనగిరి



ఆర్మ్డ్ పోలీసు హెడ్ క్వార్టర్ నందు రిజర్వ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పని చేసిన శ్రీనివాసులు కాన్సర్ తో తేదీ 27-08-2024 రోజున మరణించారు.
ఈ కార్యక్రమములో రాచకొండ అడిషనల్ డిసిపి అడ్మిన్ కె. శివకుమార్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రారెడ్డి మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతే షటీమ్స్ లక్ష్యం

- విద్యార్థులకు షీ టీం పనితీరుపై అవగాహన
- బాలికలను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు
- మహబూబాబాద్ షీ టీం ఎస్ఐ సునంద.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 19
మహబూబాబాద్ టౌన్ పరిధి అక్షర కాన్సెప్ట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కెకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు షీ టీం ఎస్సై సునంద సమక్షంలో విద్యార్థినీ విద్యార్థులకు షీ టీం పనితీరు, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, గురించి అవగాహన కల్పించారు.
కరుణాకర్ ఎస్ఐ ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలు గురించి అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా షీ టీం ఎస్సై షీ టీం ఎస్ఐ సునంద మాట్లాడుతూ బాలికలను ,మహిళలను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని విద్యార్థులు చిన్న




విషయాలకు ఆవేదనకు గురికాకూడదని, మంచి ఆలోచనలతో చదువుకోవాలని సూచించారు.
బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని, చదువుకునే పాఠశాలలో కానీ బయట గాని ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసిన, వేధించిన, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే షీ టీమ్స్ నెంబర్ 8712656935 సమాచారం అందించాలని సూచించారు. ఇట్టి సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళలపై



జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, ఫోక్సో చట్టం, డయల్ 100 యొక్క ప్రాముఖ్యత, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 పై అవగాహన మానవఅక్రమరవాణా మద్యపాన నిషేధం మొదలగు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో అక్షర కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ కం హెచ్ఎం బిజు పీటర్ సార్ మరియు అధ్యాపక సిబ్బంది 160 మంది విద్యార్థిని విద్యార్థులు, షీ టీం సిబ్బంది అరుణ,పార్వతి,రమేష్ భరోసా సిబ్బంది జోష్ణ,యాంటీహ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 26న సిపిఐ 99 వ వార్షికోత్సవాలను వాడవాడనా ఘనంగా నిర్వహించండి

- డిసెంబర్ 30న నల్గొండలో సిపిఐ 100 వ శతాబ్ది వేడుకల ప్రారంభ సభను జయప్రదం చేయండి
- సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి పిలుపు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ డిసెంబర్ 19
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం మరియు మండల కార్యదర్శిల సమావేశం నేడు స్థానిక వీరభవన్ లో పెరుగు కుమార్ అధ్యక్షతన జరిగింది
ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99వ వార్షికోత్సవాలను వాడవాడనా గల్లి గల్లినా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు భారత కమ్యూనిస్టు పార్టీ 99 వార్షికోత్సవాలను డిసెంబర్ 26న పెద్ద ఎత్తున సిపిఐ జెండాలు ఎగురవేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, భారతదేశంలో 100 సంవత్సరాలు కలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని పిలుపునిచ్చారు దేశంలో పేద ప్రజల కోసం పోరాడిన పార్టీ సిపిఐ అన్నారు, ఈ సందర్భంగా డిసెంబర్ 26న ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మానుకోట జిల్లాలో అన్ని మండలాల్లో




అన్ని గ్రామాల్లో పట్టణాల్లో గ్రామ గ్రామాన గల్లి గల్లిన వాడవాడనా సిపిఐ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు
ఈ సందర్భంగా ఒక లక్ష మందితో నల్గొండలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100వ ఆవిర్భావ శతాబ్ది వేడుకల సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించ తలపెట్టినామని దానికి మానుకోట జిల్లా నుంచి వందలాదిమంది కదిలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, నల్గొండలో లక్ష మందితో సిపిఐ 100వ శతాబ్ది వేడుకల ప్రారంభ సభ నిర్వహించ తలపెట్టినామని ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీ డి రాజా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తారని పిలుపునిచ్చారు, పేదల కోసం కూడు గుడ్డ నీడ కోసం నాటినుండి నేటి వరకు స్వాతంత్రోద్యమంలో కూడా పోరాడిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి వేలాదిమంది సిపిఐ కార్యకర్తలు రక్తతర్పణం చేశారన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి లక్షలాదిమందికి భూమిని పంచిన చరిత్ర సిపిఐ డే అన్నారు మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆంధ్రాలో నష్టపోయిన కూడా ముందు నిలబడి మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిన పార్టీ సిపిఐ అన్నారు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీని ఆదరించి సిపిఐ అభ్యర్థులను కంకి కొడవలి గుర్తుకు మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రజల గొంతుకలు చట్టసభల్లో ఉండే విధంగా ప్రజలు తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు, 2025 సభ్యత్వాన్ని పెంచుకొని ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతామని పిలుపునిచ్చారు ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికై తమ పోరాటాలు కొనసాగుతాయని పిలుపునిచ్చారు
ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు బి అజయ్ సారధి రెడ్డి నల్లు సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్ నాయకులు పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న కట్లోజు పాండురంగ చారి వరిపల్లి వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి నెల్లూరి నాగేశ్వరరావు చొప్పరి శేఖర్ కరణం రాజన్న తండా శ్రీనాథ్ బైస స్వామి తురక రమేష్ మాలోతు రవీందర్ , బాలకృష్ణ పాల్గొన్నారు

## నెరవేరునున్న నారాయణ పురం రైతుల చిరకాల కాంక్ష
### ప్రత్యేక దృష్టి పెట్టి సమస్య పరిష్కారం కు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే మురళీ నాయక్

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 19
మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోని కేసముద్రం మండలం నారాయణపురం గ్రామ గిరిజన రైతుల ఆకాంక్ష త్వరలో నెరవేరనుంది.గిరిజన రైతులు సాగు చేసుకుంటున్నా వ్యవసాయ భూములు గత బీఆర్ ఎస్ ప్రభుత్వం లో పట్టాలు లేక,ఉన్న భూమి కూడా ఫారెస్ట్ పరిధిలో రికార్డు లలో ఉండడంతో నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులకు ఇబ్బందులు కల్గవద్దని ధరణి పోర్టల్ రద్దు చేశామని, దీనిలో భాగంగానే నారాయణ పురం రైతుల సమస్యలు త్వరలో పరిష్కారం జరుగుతుందని, ఈ మేరకు అన్ని సవరణ లు చేయాలని ఎమ్మెల్యే మురళి నాయక్ అధికారులను కోరారు.



త్వరలోనే ఈ సమస్య శాశ్వత పరిష్కారం అందుతుందని, అర్హులైన ప్రతి రైతుకు పట్టాలు అందుతాయని ఎమ్మెల్యే తెలిపారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

- తెలంగాణగిరిజన సంఘం జిల్లా కమిటీ డిమాండ్
- ఈనెల 20వ తేదీ నుండి 24 వరకు రాష్ట్ర వ్యాప్త నిరసన.

జనసముద్రం న్యూస్ గాంధారి డిసెంబర్ 19
గాంధారి మండల కేంద్రంలో నిర్వహించిన సభలో ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలు తీవ్రంగా కలిసి వేశాయని అందుకు అమిత్ షాను మంత్రి పదవి నుండి తక్షణం బర్తరఫ్ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ నాయక్ డిమాండ్ చేశారు. పార్లమెంట్లో అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ అని తలిచే కంటే దేవుళ్ళని తలిస్తే స్వర్గానికి పోతారంటూ వాక్యానించడం అంబేద్కర్ ను అభిమానించే కోట్లాదిమంది దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల గాల ప్రజల మనోభావాలను అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతం కాదని బిజెపి,ఆర్ఎస్ఎస్ యొక్క మూల సిద్ధాంతంలో భాగమేనని అన్నారు. గతంలో కూడా అనేకసార్లు కేంద్ర మంత్రులు, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సైతం రిజర్వేషన్లను సమీక్షించాలని, భారత రాజ్యాంగాన్ని మార్చడానికి అధికారంలోకి వచ్చామని,అంబేద్కర్ఒక్కరేరాజ్యాంగాన్ని రాయలేదంటూ



అనుచిత వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్లాదిమంది దళితులు, గిరిజనులు,బలహీనవర్గాల ప్రజలను వేల సంవత్సరాలుగా బానిసలుగా మార్చిన అగ్రకుల మను స్మృతిని తీసుకురావాలని ఉద్దేశంతోనే పదేపదే రాజ్యాంగంపై, అంబేద్కర్ పై బిజెపి, ఆర్ఎస్ఎస్,వీహెచ్పీనాయకులువ్యాఖ్యానిస్తున్నారన్నారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండించకపోగా ప్రధాని నరేంద్ర మోడీ సమర్థించే విధంగా మాట్లాడడం బాధాకరమని అన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసేదాకా దళిత,గిరిజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డిసెంబర్ 20వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ నాయక్ మోతిలాల్ నాయక్ బలరాం నాయక్ తెలిపారు

## కేంద్రంలో భాష్పావాయువు ప్రయోగం

### మాక్ డ్రిల్ల్ లొ భాగంగా వజ్ర వాహనం తొ టియర్ స్మోక్ గ్యాస్ గ్రీనేడ్ ప్రయోగించిన సాయుధ పోలీస్ అధికారులు.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 19
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అవాంఛనియ సంఘటనలు, గొడవలు, ప్రజలను ఇబ్బంది పెట్టేలా ధర్నాలు చేసినపుడు శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీస్ వారు ఎలాంటి విధులు నిర్వహించాలి వారిని ఎలా అదుపులో పెట్టాలి, గుంపును ఎలా చేదారగొట్టాలి అని అంశం పై మాక్ డ్రిల్ల్, మాబ్ ఆపరేషన్ డ్రిల్ల్ నిర్వహించడం జరుగుతుంది.
ఇందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు సాయుధ అధికారులచె మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో కొత్త పారెడ్ గ్రౌండ్ లొ వజ్రా వాహనం తో టియర్ స్మోక్ గ్యాస్ ను ప్రయోగించడం జరిగింది.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.
మహబూబాబాద్ జిల్లా చాలా శాంతియుతమైన జిల్లా. మన జిల్లా లొ అందరూ ప్రజలు కలిసి మెలసి జీవిస్తారు అని అన్నారు.
శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా ఇలాంటి డ్రిల్స్ నిర్వహించడం జరుగుతుంది అని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అన్నారు.
ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్,విజయ్ ప్రతాప్,ఆర్.ఐలు అనిల్, సోములు, ఎస్. బి సీఐ చంద్రమౌళి, టాస్క్ ఫోర్స్ సీఐ హతిరం, ఎస్. ఐ తహర్ బాబా బెల్ అఫ్ అర్మ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బద్దం రామకృష్ణారెడ్డి నాలుగో వర్ధంతి
### విద్యార్థినీ,విద్యార్థులకు షూస్ పంపిణి చేసిన కుటుంబ సభ్యులు





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.19)
జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపాలిటీ పరిధి పోచారం గ్రామంలో గురువారం రోజున బద్దం రామకృష్ణారెడ్డి నాలుగోవ వర్ధంతి సందర్భంగా అతడి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు పోచారం మున్సిపాలిటీ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు.అనంతరం విద్యార్థులందరికీ బద్దం రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు భోజనం ఏర్పాట్లు చేశారు.ఈ మేరకు అతని కుమారులు ఆయనను స్మరించుకుంటూ మంచికి మారుపేరుగా నిలిచి,కుటుంబ ఉన్నతికై,ప్రజాసేవ కోసం అన్నీ తావై అహర్నిశలు శ్రమించిన ఆయన రాజసం,దర్పం,వ్యవహారశైలి 4 సంవత్సరాలు గడచినప్పటికీ మరువలేకుండా ఉన్నామని,ఆయనహుందాతనం,గంభీరత్వం, మధురస్మృతులు,జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మా గుండెల్లో పదిలంగా ఉంటాయని భావిస్తు మీ పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని ఆ భగవంతుని ఎల్లప్పుడూ ప్రార్థిస్తూనే ఉంటామని శోకతప్త హృదయాలతో అన్నారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు:బద్దం లక్ష్మమ్మ మంగా రెడ్డి,భార్య:బద్దంవిజయలక్ష్మి,కొడుకులు,కోడళ్ళు శ్రీకాంత్ రెడ్డి- మంజుల,రజినీకాంత్ రెడ్డి-మమత,శశికాంత్ రెడ్డి-ఆశ,మల్లిఖార్జున్ రెడ్డి,లహరి,మనుమలు:రిత్విక్ రెడ్డి,దువీక్ రెడ్డి,రిషీకేశ్ రెడ్డి,రుషంక్ రెడ్డి,దైవాల్ష్ రెడ్డి,మనుమరాండ్రు:సోనాలి రెడ్డి,మానస రెడ్డి,తన్వీరెడ్డి లు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం20,డిసెంబర్,2024

# మండలం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కోరివి కృష్ణ స్వామి ముదిరాజ్ వర్ధంతి




ఖానాపూర్ నియోజకవర్గం డిసెంబర్ 19
జన సముద్రం న్యూస్

మంచిర్యాల జిల్లా, జన్నారం మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 57వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. గురువారం జన్నారం మండల కేంద్రం బస్టాండ్ సమీపంలో కృష్ణస్వామి వర్ధంతి పురస్కరించుకొని మండల ముదిరాజులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ కొరివి కృష్ణస్వామి హైదరాబాద్ మొదటి మేయర్ అని గుర్తు చేశారు. ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు, స్వతంత్ర సమరయోధులు, ప్రముఖ రచయిత జర్నలిస్ట్, కృష్ణస్వామి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల గౌరవ అధ్యక్షులు దండవేణి చంద్రమౌళి ముదిరాజ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దండవేణి శ్రీధర్ ముదిరాజ్, కొరివి కృష్ణస్వామి సేవాసమితి ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్, మండల గౌరవ సలహాదారు ఐలవేణి నరసయ్య ముదిరాజ్, సిరవేణి కిషన్ ముదిరాజ్, గుర్రపు రమేష్ ముదిరాజ్, జంగ ( పెద్ద) తిరుపతి ముదిరాజ్, ఐలవేణి శ్రీనివాస్ ముదిరాజ్, డగే బీమరాజు ముదిరాజ్, ఐలవేణి అరుణ్ ముదిరాజ్, మండల ముదిరాజులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించండి

**- బస్సు సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్న ఏజెన్సీ ప్రజలు..**
**- రవాణా శాఖ మంత్రిని కలిసి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**
**- సానుకూలంగా స్పందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
**- త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తామన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 19

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఏజెన్సీ గ్రామాలకు సంబంధించి బస్సు సౌకర్యం కొరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని స్థానిక ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఏజెన్సీ ప్రాంతంలో రూట్ 1 మహబూబాబాద్ నుండి బోడగుట్ట తండ మీదుగా ఉప్పలపాడు, వెంకట్రాంపురం, బయ్యారం, కొత్త పాత ఇర్సులాపురం,రామగుండాల, జగత్రావుపేట కంబాలపల్లి నారాయణపురం ఇల్లందు రూట్ – 2 మహబూబాబాద్ నుండి కంబాలపల్లి, గురిమెళ్ళ వినోభానగరం, గౌరారం, బాలాజీ పేట, పెత్తళ్లగడ్డ బయ్యారం రూట్ –3 మహబూబాబాద్ నుండి గంధంపల్లి,కోటగడ్డ, కొత్తగూడెం, కొయ్యగూడెం, కంబాలపల్లి కస్తూరినగరం, గంధంపల్లి ఈ గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్న ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని అలాగే నామలపాడు గ్రామంలో ఉన్న ఏకలవ్య పాఠశాలలో వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారు వారిని చూసేందుకు వచ్చే వారి తల్లిదండ్రుల రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కావున రాష్ట్రంలో ఉండబడే ప్రతి ఒక ప్రైవేట్ ఆర్టీసీ బస్సులను నామలపాడు స్టేజి దగ్గర స్టాప్ చేయాలనీ వినతి పత్రం అందజేశారు. ఇల్లందు నియోజకవర్గ ప్రజలు పడుతున్న అవస్థలను తెలుసుకున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వినతి పత్రాన్ని అందుకొని సానుకూలంగా స్పందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ పరిపాలనలో ఏ ఒక్కరు కూడా ఇబ్బందులకు గురి కాకూడదని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నాం అలాంటిది ఏజెన్సీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందికి గోరి కాకుండా ఎలాంటి జాప్యం ఏం లేకుండా త్వరితిగతిన బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి సింగల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా మంత్రి పదవిని పార్లమెంట్ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలి - మండల మాల మహానాడు అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ ను పార్లమెంటులో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఏకవచనంతో సంబోదిస్తూ అవమానించిన తీరును చొప్పదండి మాల మహానాడు ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు, వెంటనే కేంద్ర మంత్రి అమిత్ షా తన మంత్రిపదవికి రాజీనామా చేయాలని, అంబేద్కర్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని యెడల అతని పై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అమిత్ షా ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కునమల్ల చంద్రయ్య, అన్ని గ్రామాల అధ్యక్షులు కాటం శంకర్, మేకల అనిల్, ఈసరపు అజయ్, కళ్లెం రాజు, మాజి మండల వైస్ ప్రెసిడెంట్ సంభోజి సునిల్, కనకయ్య, కదారి గంగరాజు, మండల యువనాయకుడు పిట్టనోహర్, నర్సయ్య, గొల్ల వెంకటనర్సు, కుక్కల రామయ్య, డి.శ్రీదరరావు, డి.సాయికిరణ్, బత్తుల నరసింహం, ముద్దమ్మ కుమార్, బత్తుల హరీష్, నరేష్, నరసింగ్ అనంతుల లక్ష్మణ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# మాలల చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న మాల నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన కంగ్టి ఎస్సై విజయ్ కుమార్




కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 19
సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి లో గురువారం నాడు రాష్ట్ర మాల మహానాడు అధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడం తో కంగ్టి మండలం నుంచి మాల మహానాడు నాయకులు కూడా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్నారని సమాచారం అందడంతో స్థానిక ఎస్సై విజయ్ కుమార్ మాల మహానాడు నాయకులను ముందస్తుగా నే అరెస్ట్ చేసి పోలిస్టేషన్ కి తరలించారు.

వారిలో మాల నాయకులు మాలమహానాడు కంగ్టి మండల ఉపాధ్యక్షుడుసిద్రామ్,శంకర్, మారుతి, సాయిలు, సంగ్రాం తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు క్రీడల్లో అధిక ప్రాధాన్యత కల్పించాలి

## పల్లె స్థాయి నుండి గ్రామీణ క్రీడలు,సంస్కృతి, సాంప్రదాయాలను వెలికి తీయడానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్








మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 19

మహబూబాబాద్ పట్టణ పరిధిలో ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్క్రీడాకప్పోటీలుఎంతోఉపయోగపడతాయిక్రీడలు మనలో సంకల్పశక్తి, ఒడిదుడుకులను అధిగమించే సామర్థ్యాన్ని పెంచి, ఆత్మవిశ్వాసాన్ని మరింత బలపరుస్తాయని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.

జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం నందు జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, జిల్లా స్థాయి సీఎం కప్ 2024 క్రీడా పోటీలకు లిఅదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి,తో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు.

క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము గ్రామీణ, పట్టణ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడానికి తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యానికే కాకుండా విద్యా, వ్యక్తిత్వ వికాసానికి, క్రీడల ద్వారా టీం వర్క్, నాయకత్వం, సంకల్పశక్తి వంటి అనేక విలువలు నేర్చుకోవచ్చని, ఇవి ప్రొఫెషనల్ జీవితంలో మరింతగా ఉపయోగపడతాయని అన్నారు. వ్యక్తిగతంగా విజయం సాధించడం కంటే టీమ్గా కలిసి పని చేయడం చాలా ముఖ్యమని, అధికారుల పనితీరులో కూడా ప్రతిబింబిస్తుందని అన్నారు. ప్రస్తుతకాలంలో పెరుగుతున్న పోటీ ప్రపంచంలో మానసిక ఒత్తిడి అధికమవుతున్న నేపథ్యంలో క్రీడలు మన ఆలోచనా విధానాన్ని మెరుగుపరుస్తాయని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడాస్ఫూర్తి, సంకల్పశక్తి, ఒడిదుడుకులను ఎదుర్కొనే సామర్థ్యం క్రీడల ద్వారా పెరుగుతాయని, ఇవి మన జీవితంలో ఆత్మవిశ్వాసాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. గ్రామ, మండల స్థాయిలో గెలిచి జిల్లా స్థాయికి ఎంతో కష్టపడి వచ్చిన క్రీడాకారులు, అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో కూడా గెలిచి జిల్లాకు మంచి పేరు తీసుకోని రావాలని ఆకాంక్షించారు. క్రీడలు కేవలం వినోదం కాదనీ ప్రతిభను మరింత ఎత్తుకు తీసుకెళ్లే వేదిక కావాలని, ఆ తర్వాత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

అనంతరం మండల స్థాయి కబడ్డీ,వాలీబాల్ ఫైనలిస్టులను, బాలురు, బాలికలను జిల్లా కలెక్టర్ ప్రశంసించి ఫైనల్ మ్యాచ్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా క్రీడల అధికారినీ జ్యోతి, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, పి.ఈ.టి లు, నయీమ్ శంకర్ నాయక్ పద్మావతి,ఐలయ్య, సునీత , క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వాతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

ఖానాపూర్ నియోజకవర్గం
డిసెంబర్ 19 జనసముద్రం న్యూస్

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కై 10వరోజు నిరవధిక సమ్మె చేస్తున్న తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను కలసి తన పూర్తి మద్దతును తెలిపిన పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

జగిత్యాల,మంచిర్యాల,ఆసిఫాబాద్ జిల్లాలో కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజ్ 10వరోజు నిరసన సమ్మె శిబిరాన్ని సందర్శించి ట్రస్మా సంఘం తరపున 33 జిల్లాల్లో సంపూర్ణమద్దతు తెలిపిన పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు. గత ప్రభుత్వము ఇచ్చిన న్యాయమైన హామీలను వెంటనే నెరవేర్చి తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు ఆరోగ్య బీమా ఐదు లక్షల సౌకర్యాలు కల్పించాలని కోరారు 12 నెలల వేతనముతో పూర్తి జీతభత్యాలు చెల్లించాలని కోరారు. మహిళలకు 180 రోజుల తో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్





చేశారు. 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ వచ్చేలా కృషి చేయాలని కోరారు మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 15 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని కోరారు.

ప్రస్తుత గవర్నమెంట్ అమ్మపెట్టాదు అడుక్కొని తిననివ్వదు అన్న తీరుగా తయారైంది అని అన్నారు. ఇప్పటికైనా గవర్నమెంట్ స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేదంటే ప్రతి జిల్లా నుండి పాద యాత్రగా వచ్చి ప్రభుత్వన్ని నిలదీస్తామని హెచ్చరించారు.


ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు జగన్ రెడ్డి, రాజు సెక్రటరీ,రవిప్రసాద్, కృష్ణారెడ్డి,వెంకటరమణ మంచిర్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షులు సిద్దయ్య ట్రస్మా రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణు వర్ధన్ రావు ,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రామ్ వేణు ఆసిఫాబాద్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు దేవభూషణం జిల్లా కార్యవర్గ సభ్యులు వీరేంద్ర చారి, కిరణ్, సురేష్, కిషన్ రావు ట్రస్మా బాద్యులు పండుగ రమేష్ అనంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాల వ్యాన్ ఢీకొని స్కూల్ విద్యార్థిని మృతి

చిగురుమామిడి ప్రతినిధి :
జనసముద్రంన్యూస్ డిసెంబర్ 19:

ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న ఓ చిన్నారిని అతివేగంగా వస్తున్న ఓ పాల వ్యాను ఢీకొట్టడంతో తీవ్ర రక్తస్రావంమై మృతి చెందిన విషాద సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్,గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... బొమ్మనపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న బొల్లి మహేష్ కు ఇద్దరు కూతుళ్లు కాగా చిన్న కూతురు బొల్లి మహి(7) అనే చిన్నారి పాఠశాల ముగిసిన అనంతరం తన ఇంటికి వెళ్తున్న క్రమంలో పాపను టిఎస్ 23%% 6285 నంబర్ గల మిల్క్ వ్యాన్ డ్రైవర్ అయిన రాకేష్ అనే వ్యక్తి వెనుక నుంచి టక్కరి ఇవ్వడం వలన తలకుతీవ్ర





రక్తస్రావం జరగడంతో వెంటనే 108లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందినట్లు వివరించారు. మృతురాలి తండ్రి బొల్లి మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిల్క్ వ్యాన్ డ్రైవర్ పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్ వివరించారు. బొమ్మనపల్లి గ్రామంలోని స్కూల్ ముందు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరో యువకుడు మృతి చెందిన సంఘటన మరువకముందే పాఠశాల విద్యార్థి మృతి చెందడంపై గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. చిన్నారి మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు రోదించిన తీరు గ్రామస్తులను కంటతడి పెట్టించింది.



# ఏపీడబ్ల్యూ జె ఎఫ్ ఏలూరుజిల్లాజాయింట్ సెక్రటరీ గా సీహెచ్ వెంకటేశ్వర్లు నియామకం

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గం(ప్రతినిధి)
ద్వారకాతిరుమల,డిసెంబర్ 19:
ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏలూరు నియోజకవర్గ జాయింట్ సెక్రటరీగాచిల్లిముంతలవెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వెంకటేశ్వర్లును ఫెడరేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కె.రవికిరణ్, జిల్లా జాయింట్ సెక్రటరీ కె.శ్రీనివాసరావు,సభ్యులు ఎన్.కిషోర్ సత్కరించారు. వన్ టీవీ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లాల స్టాపర్ గా పలు విభిన్నమైన వార్తలుతో ముందుకు దూసుకు వెళ్తున్నవెంకటేశ్వర్లు.కి. ఫెడరేషన్ మరియుమీడియా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ఏలూరు జిల్లా జాయింట్ సెక్రెటరీ పదవి చేపట్టారు.
ఈ పదవి వెంకటేశ్వర్లకు వరించడం వల్ల ఏలూరు జిల్లాలోమీడియా మిత్రులు ఆనందం వ్యక్తం చేస్తూ మీడియా రంగంలోఎంత ఎక్కువగా సంస్థ తరఫున కష్టపడితే అంత గుర్తింపుని ఏపీడబ్ల్యూజే ఎఫ్ గుర్తించడం. తగిన పదవిని అందజేయడం జరుగుతుందని తెలిపారు .




# నమ్మకద్రోహాన్ని తట్టుకోలేక మహిళ ఆత్మహత్య

( జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి//
డిసెంబర్ 19 హుజురాబాద్)
హుజురాబాద్ పట్టణంలోని బుడగజంగా కాలనీ చెందిన గంధం రామక్క అనే గృహిణి నమ్మిన వ్యక్తి నమ్మించి గొంతు కోయడంతో తట్టుకోలేక తన ఇంట్లో ఉరివేసుకొని గురువారం ఆత్మహత్యచేసుకుంది అని కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం కొండపర్తి మురళి గతంలో గంధం రామక్క ఇంటిలో కిరాయి ఉండేవాడు. ఐదేళ్ల క్రితం రామక్క -సారయ్య దంపతుల ఇంటి పత్రాలను తనాక పెట్టి మురళి లోన్ తీసుకున్న విషయంలో ఇద్దరికీ గొడవలు జరిగాయి. మురళిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయింది. ప్రస్తుతం పెండింగ్లో ఉంది. అలాగే గంధం సారయ్య డబ్బులు ఇవ్వాలని మురళి కేసు పెట్టగా సివిల్ కేసు నమోదు అయింది .ఈ కేసు చివరి దశలో ఉంది కోర్టుతీర్పు తనకే అనుకూలంగా వస్తుందని అధికారులు ఇల్లు జప్తు చేస్తారని మూడు రోజుల క్రితం మురళి అంకుస్ అనే వ్యక్తులు గంధం రామక్కకు వివరించినట్టు పోలీసులకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా నమ్మించి లోనుకు షూరిటీ పెట్టినందుకు తమ ఇల్లు తమకు దక్కకుండా చేశాడని తీవ్ర మనస్థాపన గురైన రామక్క గురువారం ఉదయం ఇంట్లోనే ఉరివేసుకున్నట్టు పోలీసులు తెలిపారు .మృతురాలి భర్త సారయ్య ఫిర్యాదు మేరకు మురళి అంకుష్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు







# సైబర్ నేరాల పై అవగాహన సదస్సు.




జనసముద్రం జమ్మికుంట న్యూస్
(టౌన్) ప్రతినిధి: 19 డిసెంబర్
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో గల జమ్మికుంట మండలం లోని
కస్తూరిబా పాఠశాల (గంద్రపల్లి ,జమ్మికుంట) లో సైబర్ నేరాలపై & యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ గురుంచి జమ్మికుంట (టౌన్) సి.ఐ వరంగంటి రవి విద్యార్థులకి అవగాహన సదస్సు నిర్వహించండం జరిగింది.
ఈ సందర్భంగా విద్యార్థులు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు.
అపరిచితుల ఫోన్ కాల్స్ కు స్పందించివద్దని హితవు పలికారు.
గురువులు బోధించే విద్య పై దృష్టి కేంద్రీకరించి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు.

# రిజిస్ట్రేషన్ లేని నంబర్ ప్లేట్లు లేని బండ్లు రోడ్డు పై పట్టుబడితే సీజ్ చేసి కేసు నమోదు చేస్తాం :కంగ్టి విజయ్ కుమార్

కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 19 : సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రములో గురువారం ఉదయం నారాయణఖేడ్ వెళ్ళే రోడ్డులో ఎస్సై విజయ్ కుమార్ అధ్వర్యంలో వాహనాల తనిఖీ చేశారు.ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ కంగ్టి మండల పరిధిలోని ఎక్కువగా దొంగ బండ్లు తిరుగుతున్నాయి అని సమాచారంతో ఈ రోజు ఈ తనిఖీ చెయ్యడం జరిగింది.కాబట్టి ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాల కు నంబర్ ప్లేట్లు తప్పని సరిగా ఉండాలని అన్నారు ఆర్ సి పేపర్ మరియు నంబర్ ప్లేట్లు లేకుండా పట్టుబడితే బండి సీజ్ చేసి కేసు నమోదు చేస్తాం అని తెలిపారు.హెల్మెట్ లేకుండా వాహనం నడపవద్దన్నారు.బకాయి ఉన్న చలన్లను ఆన్లైన్ లో కట్టించడం జరిగింది. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ వాహనాలకు సంబందించిన పేపర్లను రెడీ ఉంచుకొని మాత్రమే రోడ్డు పైకి రావాలని సూచించారు. ఈ తనిఖీ లో ట్రైనీ ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# రాజ్యసభలో హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అవమానకరమైన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలి

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.19,
భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్:-అహంకారపూరితమైన మరియు తిరస్కార స్వరంతో అమిత్ షా భారతదేశ లౌకిక మరియు ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని,అపహాస్యం చేయడానికి ప్రయత్నించిన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని మరియు క్షమాపణ చెప్పాలని జక్కి నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వర్గాలకు,సామాజిక శక్తులకు,సామాజిక న్యాయం కోసం పోరాడే వారికి జరిగిన అవమానమని అన్నారు.అమిత్ షా మరియు బిజెపి పార్టీ వారి ఆలోచనలో కులతత్వంతో ఉన్నారని,రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువు అయిందన్నారు.భారతదేశంలో సామాజిక న్యాయం,సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు మరియు ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందని అమితాషా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## పిలాయిపల్లి ధర్మారెడ్డి కాల్వల ఆధునీకరణకు నిధులు కేటాయింపు సీఎం ని,ఇరిగేషన్ మంత్రిని శాలువాతో సత్కరించిన మంత్రి కోమటిరెడ్డి,ఎమ్మెల్యేలు

యాదాద్రి భువనగిరి జిల్లా
డిసెంబర్.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలం పిలాయిపల్లి,దర్మారెడ్డి కాల్వల ఆధునీకరనకు నిధులు కేటాయించినందుకుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఇరిగేషన్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్ అండ్ బి సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,నకిరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,తుంగతుర్తిఎమ్మెల్యేమందులసామేల్,మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి.అనంతరం వలిగొండ మండలం సంగెం వద్ద ఉన్న బీమలింగం ఆలయ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించారు.



# మాల మహానాడు కొల్చారం మండల అధ్యక్షుడు - ఎర్ర పురుషోత్తం ముందస్తు హౌజ్ అరెస్ట్




మెదక్ జిల్లా ప్రతినిధి కొల్చారం,
19 డిసెంబర్, ( జన సముద్రం న్యూస్):
మాల కులస్థులపై సిఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ గురువారం చేపట్టిన అసెంబ్లీ ముట్టడికి తెలంగాణ మాల సంఘాల జెఏసి పిలుపునిచ్చిన నేపథ్యంలో కొల్చారం మండల మాల మహానాడు మండల ఆద్యక్షుడు ఎర్ర పురుషోత్తంను కొల్చారం పోలీసులు ఉదయం ఆయన స్వగ్రామం కోనాపూర్ లో ఇంటికి వెళ్లి అధీనంలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 50 లక్షల మంది మాలలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తే మాలల భవిష్యత్తును అంధకారం లోకి నెట్టారని ఆరోపించారు. మాలల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.
కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మాలలకు మేలు జరుగుతుందని తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 50 లక్షల మంది మాలలు కాంగ్రెస్ని నమ్మి ఓటేసి రేవంత్ ని గెలిపిస్తే నేడు రేవంత్ రెడ్డి విధానాలు మాలలకు వ్యతిరేకంగా ఉన్నాయని దీనికి నిరసనగా గురువారం హలో మాల చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టారు. కాగా ఈ కార్యక్రమానికి వెళ్ళనీయకుండా కొల్చారం పోలీసులు మండల మాలమహానాడు అధ్యక్షుడు ఎర్ర పురుషోత్తం ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, రాష్ట్రవ్యాప్తంగా మాల విద్యార్థుల కోసం, మాల మేధావిలోకం రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరును పరిశీలిస్తూనే ఉందని, మాలల అకాంక్షలు నెరవేరకుంటే రానున్న స్థానిక ఎన్నికలలో, తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్కు బుద్ధి చెప్తాం అన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram